@vaartanews @mvnewstv
మన మీ..
# వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
www.mivaartanews.com
TGBIL/25/A0512
హైదరాబాద్
శుక్రవారం 6 ఫిబ్రవరి 2026
సంపుటి : 1
సంచిక : 217
పేజీలు : 12 వెల : 5/-




SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

## ఉచిత కరెంటు
# దేశానికి ఆదర్శం



- ఉచిత కరెంటు కాంగ్రెస్ పేటెంట్.. ప్రజాపాలన అందిస్తుంటే విషం చిమ్ముతున్నారు
- బీజేపీ అందరినీ ప్రచారానికి తెచ్చినా ఒక్క మున్సిపాలిటీ అయినా గెలుస్తారా?
- కరీంనగర్‌లో ప్రజాపాలన-ప్రజా విజయోత్సవ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- కేంద్రంలో ప్రభుత్వం కోల్పోయినా మాట ప్రకారం తెలంగాణ ఇచ్చారని వెల్లడి
- బీఆర్ఎస్, బీజేపీ బంధం ఫెవికాల్ అని ప్రశ్నించిన ముఖ్యమంత్రి

పాలమూరు

పాలమూరు జిల్లాలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ప్రచారానికి తీసుకువచ్చారని గుర్తు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారానికి ప్రధాని సహా దేశం మొత్తం నేతలను తీసుకురండని హితువు పలికారు. బీజేపీ అందరినీ ప్రచారానికి తెచ్చినా ఒక్క మున్సిపాలిటీ అయినా గెలుస్తారా? అడిగారు. కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో బీజేపీకి చూపిస్తామని సవాల్ విసిరారు. కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్‌లో పర్యటించిన సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుమ్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. తెలంగాణలో 123 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లలో అభివృద్ధిపనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. తెలంగాణ ఏర్పాటు చేస్తామని సోనియా గాంధీ ఈ గడ్డపై నుంచి మాట ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఏపీలో పార్టీ కోల్పోయినా, తెలంగాణలో ఒడిదొడుకులు ఎదుర్కొన్నా మాట తప్పలేదని, కేంద్రంలో ప్రభుత్వం కోల్పోయినా మాట ప్రకారం తెలంగాణ ఇచ్చారని, తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చినా బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారని అన్నారు. ప్రజా తీర్పును కాంగ్రెస్ పార్టీ శిరసావహించిందని అన్నారు. పదేళ్లలో పన్నుల రూపంలో రూ.20 లక్షల కోట్లు ప్రజలు ప్రభుత్వానికి కట్టారని, పదేళ్లలో పేదలకు రెండు - మిగతా3లో



## కాంగ్రెస్‌కు ఒక లక్ష్యం,
# ప్రణాళిక లేదు

- రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసంగం
- దేశం కోసం కాంగ్రెస్ ఎప్పుడూ పనిచేయలేదు
- 'ఎన్డీయే హయాంలో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా మారనుంది
- దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది
- దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు
- గతంలో భారత్‌తో ఒప్పందానికి పలు దేశాలు ముందుకు వచ్చేవి కాదు
- దేశం కోసం కాంగ్రెస్ ఎప్పుడూ పనిచేయలేదు




## బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు

- అసెంబ్లీలో మమతా బెనర్జీ కీలక ప్రకటన
- సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం కోసం కేంద్రానికి భూమి ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటన
- బీఎస్ఎఫ్ అధికార పరిధి నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్
- దేశ భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి

## కుట్రతోనే ప్రధాని సీటును కాంగ్రెస్ ఎంపీలు చుట్టుముట్టారు

- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా
- భద్రత దృష్ట్యా సభకు రావద్దని ప్రధానికి సలహా ఇచ్చా
- ప్రతిపక్షాలకు చెందిన మహిళా ఎంపీలు ప్రధాని సీటు ముందు నిల్చొని నిరసన తెలిపారు
- 'కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు ప్రధానమంత్రి సీటు వద్దకు వెళ్లి ఊహించని సంఘటనకు పాల్పడవచ్చని నాకు విశ్వసనీయ సమాచారం అందింది



## గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు
# హైకోర్టులో ఊరట



- సింగిల్ జడ్జి తీర్పు రద్దు
- గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు హైకోర్టులో ఊరట
- గ్రూప్-1 నియామకాలపై సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసిన సీజే ధర్మాసనం
- ఎవరెన్ని కుట్రలు పన్నినా న్యాయపోరాటంలో విజయం సాధించామన్న సీఎం

హైదరాబాద్

గ్రూప్-1 కొలువులకు ఎంపికైన అభ్యర్థులకు హైకోర్టులో ఇవాళ భారీ ఊరట లభించింది. నియామకాలపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సీజే ధర్మాసనం రద్దు చేసింది. గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ గతంలో సింగిల్ జడ్జి తీర్పును వెలువరించారు. మెయిన్స్ జవాబు పత్రాలు పునర్ మూల్యాంకనం చేయాలని గతంలో పేర్కొన్నారు. సింగిల్ జడ్జి ఆదేశాలపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ), ఎంపికైన అభ్యర్థులు అప్పీల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సీజే ధర్మాసనం తాజాగా తీర్పును వెలువరించింది. గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన 562 మందికి ఇప్పటికే ప్రభుత్వం నియామక పత్రాలను అందజేసింది. గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు వెలువరించిన తీర్పును సీఎం రేవంత్ రెడ్డి - మిగతా3లో




## బొగ్గు గనిలో పేలుడు..
# 10 మంది మృత్యువాత

- మేఘాలయలోని బొగ్గు గనిలో భారీ పేలుడు
- ఘటనలో 10 మంది కార్మికులు అక్కడికక్కడే మృతి
- మృతుల్లో ఎక్కువ మంది అసోం వాసులుగా అనుమానం
- ఘటనా స్థలంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

## మున్సిపల్ ఎన్నికల్లో
# రెబల్స్ బెడద

- ప్రధాన పార్టీల్లో మొదలైన టెన్షన్
- పురపాలక ఎన్నికల్లో పార్టీలకు రెబల్స్ టెన్షన్
- బుజ్జగింపులు ఫలించకపోవడంతో పలువురు పార్టీకి వ్యతిరేకంగా ఎన్నికల ప్రచారం
- గెలుపోటములు తారుమారవుతాయని అభ్యర్థుల ఆందోళన



హైదరాబాద్

తెలంగాణలో ఎక్కడ చూసిన పురపాలక ఎన్నికల సందడి నెల కొంది. పురపోరులో అసమ్మతి సెగలు మాత్రం ఆరడం లేదు. నామినేషన్ల ముందు నుంచి పలు పార్టీలు చేస్తున్న బుజ్జగింపులు ఫలించకపోవడంతో పలువురు పార్టీకి వ్యతిరేకంగా బరిలో నిలిచి(రెబల్స్) ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్నారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చాలా వార్డుల్లో తిరుగుబాటు అభ్యర్థులతో ఇబ్బందికర పరిస్థితి ఉంది. కొన్నిచోట్ల హెచ్చరికలు ఫలించకపోవడంతో వారిపై సస్పెన్షన్ వేటు వేశారు. అయినప్పటికీ పరిస్థితుల్లో - మిగతా3లో



## అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందంపై త్వరలో ఉమ్మడి ప్రకటన


- పీయూష్ గోయల్
- రెండు దేశాల నుంచి వచ్చే వారంలో సంయుక్త ప్రకటన
- ఒప్పందానికి సంబంధించి ముసాయిదా తుది రూపు సిద్ధమవుతోందని వెల్లడి
- మార్చి నెల మధ్యలో సంతకాలు జరిగే అవకాశముందన్న పీయూష్ గోయల్

## మరో రెండేళ్లలో
# కేసీఆర్ సీఎం అవుతారు

- అప్పుడు మిగిలిన పనులు చేసుకుందాం
- గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న హరీశ్ రావు
- మనల్ని బాగా చూసుకునే వారికి ఓటు వేయాలని పిలుపు
- ధైర్యం ఉంటే అభివృద్ధిలో కేసీఆర్‌తో పోటీ పడాలని ముఖ్యమంత్రికి సవాల్

హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరో రెండేళ్లలో మరోసారి ముఖ్యమంత్రి అవుతారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మిగిలిన అభివృద్ధి పనులు పూర్తి చేసుకుందామని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ వాళ్లు ఏమీ చేయరని విమర్శించారు. గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న హరీశ్ రావు మాట్లాడుతూ, మనల్ని బాగా చూసుకునే వారికే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు పందులతో ఉన్న గజ్వేల్ ఆసుపత్రి కేసీఆర్ వచ్చాక ఎలా అయిందో అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చింది కానీ - మిగతా3లో



# కాంగ్రెస్‌కు ఒక లక్ష్యం, ప్రణాళిక లేదు



**ఢిల్లీ:** రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగాన్ని వ్యతిరేకిస్తూ విపక్షాల వాకౌట్ చేశాయి. మరోవైపు.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై ప్రధాని మోదీ సెటైరికల్ కామెంట్స్ చేశారు. మీరు కూర్చునే నినాదాలు చేయొచ్చు అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు.

రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తుండగా.. విపక్ష పార్టీల ఎంపీలు నిరసనతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే కూడా లేచి నిలబడి నిరసనలు తెలిపారు. దీంతో, మోదీ... వయసు రీత్యా ఖర్గే కూర్చుని నిరసనలు చేపట్టొచ్చని మోదీ అన్నారు. అనంతరం, రాజ్యసభ నుంచి విపక్ష నేతలు వాకౌట్ చేశారు. ముందు నన్ను మాట్లాడనివ్వాలంటూ విపక్షాలకు ప్రధాని మోదీ సూచించారు.

మరోవైపు.. రాజ్యసభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఎన్డీయే హయాంలో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా మారనుంది. దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు. గతంలో భారత్‌తో ఒప్పందానికి పలు దేశాలు ముందుకు వచ్చేవి కాదు. దేశం కోసం కాంగ్రెస్ ఎప్పుడూ పనిచేయలేదు. కాంగ్రెస్‌కు ఎప్పుడూ ఒక విజన్ లేదు. ఎన్డీయే హయాంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది. మా హయాంలో అనేక సంస్కరణలు చేపట్టాం.

కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి ఒక ఆలోచనా విధానంగానీ, దూరదృష్టి గానీ, ఎలాంటి ప్రణాళిక గానీ లేవని మండిపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని సమాధానం ఇచ్చారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీరుపైనా మండిపడ్డారు. తాను ప్రసంగిస్తున్న సమయంలో ఖర్గే సహా విపక్ష నేతలు నినాదాలు చేయడంతో ప్రధాని మోదీ ఈ విధంగా స్పందించారు. ప్రధాని ప్రసంగాన్ని వ్యతిరేకించిన విపక్ష సభ్యులు.. దేశంలో నియంతృత్వం నడవదంటూ నినాదాలు చేశారు. సభ్యుల నిరసన మధ్యే ప్రధాని మోదీ తన ప్రసంగం కొనసాగించారు. ఈ క్రమంలోనే విపక్ష సభ్యులు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు. అంతకుముందు లోక్‌సభలో ప్రధాని మోదీని చుట్టుముట్టేందుకు కాంగ్రెస్ సభ్యులు ప్లాన్ చేసినట్లు తెలిసిందని స్పీకర్ ఓంబిర్లా పేర్కొన్నారు. విపక్షాల నిరసనల దృష్ట్యా ప్రధాని మోదీని సభకు రావొద్దని తానే సూచించానని ఆయన చెప్పారు. కాగా లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని సమాధానం ఇవ్వకపోవడం సిగ్గుచేటని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

భారత్ తొమ్మిది దేశాల్లో ట్రేడ్ డీల్ చేసుకుంది. అన్ని రకాల సవాళ్లను ఎదుర్కొవడానికి దేశం సిద్దంగా ఉంది. యూపీఏ హయాంలో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇటీవలి కాలంలో దేశం శరవేగంగా పురోభివృద్ధి సాధిస్తోంది. అన్ని వర్గాల్లో మార్పు కనిపిస్తోంది. 27 దేశాలు, ఈయూతో అనేక ఒప్పందాలు చేసుకున్నాం' అని చెప్పుకొచ్చారు.

రాష్ట్రపతిని విపక్షాలు దారుణంగా అవమానించారు. దేశ అత్యున్నత పదవిని విపక్షాలు అవమానించాయి. దేశ అత్యున్నత పదవిని, రాజ్యాంగాన్ని, ఆదివాసీలను అవమానించారు. లోక్‌సభలో విపక్షాల ప్రవర్తన నన్నెంతో బాధపెట్టింది. స్పీకర్ కుర్చీలో కూర్చున్న దళితులను విపక్షాలు అవమానించాయి. అసోం ప్రజలు ఈ అవమానాన్ని ఎప్పటికీ మర్చిపోలేరు. కాంగ్రెస్ యువరాజు ఓ ఎంపీని ద్రోహి అన్నారు. అతనికి గర్వం తలకెక్కింది. కాంగ్రెస్ నుంచి ఎంతో మంది పార్టీని వీడారు. బిట్టు సిక్కు కావడంతో అతడిని అవమానించారు. సిక్కుల పట్ల ఎంత ద్వేషం ఉందో వారి మాటల్లో కనిపించింది అని మండిపడ్డారు.

# భారత్‌కు అమెరికా బంపరాఫర్

**ఢిల్లీ:** భారత్–అమెరికా ట్రేడ్ డీల్‌లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా అమెరికాతో జరిగిన ట్రేడ్ డీల్‌లో రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లను నిలిపివేసేలా ఒప్పందం కుదుర్చుకుంది. ప్రతిఫలంగా అమెరికా.. భారత్‌కు విధించే ప్రతీకార పన్నును 18 శాతం తగ్గించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాల ప్రతినిధులు సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేయనున్నారు. అదే సమయంలో అమెరికా నుంచి భారత్ సైతం 500 బిలియన్ డాలర్ల విలువైన ఇంధనం, సాంకేతిక ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ప్రకటనపై వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ సైతం స్పష్టత ఇచ్చారు. సీనియర్ అమెరికా అధికారులు వచ్చే వారం ఢిల్లీలో ఒప్పందంపై సంతకం చేయడానికి రానున్నట్లు చెప్పారు. కాగా, ఈ ఫిబ్రవరి 3న భారత్‌అమెరికా వాణిజ్య ఒప్పందం తుది రూపం దాల్చింది. ఈ ఒప్పందం ద్వారా అమెరికా భారతీయ వస్తువులపై విధిస్తున్న సుంకాలను 50శాతం నుంచి 18శాతానికి తగ్గించింది. ఇది రెండు దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలను



తగ్గించి, భారత ఎగుమతులకు కొత్త అవకాశాలు కలిగేందుకు దోహదం చేయనున్నట్లు మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## 20 ఏళ్ల అమ్మాయి ప్రెగ్నెన్సీ కేసులో 17 మందికి డీఎన్ఏ పరీక్ష..

# పాజిటివ్‌గా తేలిన తండ్రి శ్యాంపిల్

**ముంబై:** ముంబైలో జరిగిన ఓ గ్యాంగ్ రేప్ ఘటన .. షాకింగ్ విషయాలను బయటపెట్టింది. గ్యాంగ్‌రేప్‌కు గురైన 20 ఏళ్ల మానసిక దివ్యాంగురాలి కేసులో అనూహ్యమైన కోణం బయటపడింది. గర్భం దాల్చిన ఆ అమ్మాయితో సన్నిహితంగా ఉన్న 17 మందికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించారు. అయితే ఆ రిపోర్టులో ఆ అమ్మాయి తండ్రే పాజిటివ్‌గా తేలినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులో కఫే పరేడ్ పోలీసులు తండ్రిని అరెస్టు చేశారు. పోలీసుల ప్రకారం.. గత ఏడాది అక్టోబర్‌లో కామా అండ్ ఆల్బలెస్ ఆస్పత్రి పోలీసు స్టేషన్‌కు ఓ ఫోన్‌కాల్ వచ్చింది. 20 ఏళ్ల మానసిక దివ్యాంగురాలు తమ ఆస్పత్రిలో ఉన్నట్లు పేర్కొన్నారు. కడుపు నొప్పితో ఉన్న ఆమెను .. అయిదు నెలల ప్రెగ్నెంట్‌గా గుర్తించారు. అయితే ఆ అమ్మాయిని అనేక మంది లైంగికంగా వాడుకున్నట్లు తెలిసింది. సరైన రీతిలో మాటలు రాకపోవడంతో.. పోలీసులు ఈ కేసులో లోతుగా దర్యాప్తు చేపట్టారు. ఆమెతో పరిచయం ఉన్న 16 మంది నుంచి డీఎన్ఏ శ్యాంపిళ్లను సేకరించారు. దాంట్లో తండ్రి, కుటుంబభ్యులు, పొరుగింటోళ్లు ఉన్నారు. ఆ మహిళ ప్రెగ్నెన్సీని పోలీసులు టర్మినేట్ చేశారు. ఆమె గర్భస్త పిండం నుంచి డీఎన్ఏను సేకరించారు. కలినా ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు పంపారు. జనవరి 27వ తేదీ రిపోర్టు వచ్చింది.




తండ్రి నుంచి సేకరించిన డీఎన్ఏతో బాధిత వ్యక్తి పిండం నుంచి సేకరించిన డీఎన్ఏ శ్యాంపిళ్లు మ్యాచ్ అయినట్లు గుర్తించారు. ఆ నివేదిక ఆధారంగా తండ్రిని అరెస్టు చేశారు. ఇదే కేసులో కఫే పరేడ్ మురికివాడకు చెందిన ఇద్దరు వ్యక్తులను కూడా అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు చెప్పారు. వారిపై ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కానీ ఇప్పుడు డీఎన్ఏ శ్యాంపిళ్లతో తండ్రి పాత్ర తేలినట్లు పోలీసులు వెల్లడించారు. భయం వల్ల బాధితురాలు తన తండ్రి పేరు చెప్పలేదని పోలీసులు తెలిపారు. అయితే ఇటీవల నిర్వహించిన కౌన్సిలింగ్ సెషన్ల సమయంలో ఆమె కొన్ని విషయాలు చెప్పిందన్నారు. తండ్రి కూడా తనను లైంగికంగా వేధించినట్లు పేర్కొందన్నారు. అనేక రకాల థెరపీలు ఇచ్చి .. బాధితురాలు మాట్లాడేటట్లు చేశామన్నారు


# భారీ ట్రాఫిక్ జామ్.. 33 గంటల తర్వాత..

**ముంబై:** మహారాష్ట్రలోని ముంబై–పుణె ఎక్స్‌ప్రెస్‌వేపై 33 గంటలుగా కొనసాగుతున్న భారీ ట్రాఫిక్ జామ్ ఎట్టకేలకు గురువారం ఉదయం క్లియర్ అయ్యింది. మంగళవారం సాయంత్రం ఖండాలా ఘాట్ సెక్షన్‌లో గ్యాస్ ట్యాంకర్ బోల్తా పడటంతో ఈ పరిస్థితి తలెత్తింది. వేల సంఖ్యలో వాహనాలు నిలిచిపోయి, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గురువారం తెల్లవారుజామున 1:46 గంటల ప్రాంతంలో ఆదోషి టన్నెల్ సమీపంలో ప్రమాదానికి గురైన ట్యాంకర్‌ను తొలగించడంతో ముంబై వైపు వెళ్లే మార్గంలో రాకపోకలు మళ్లీ ప్రారంభమయ్యాయి. మంగళవారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో అతివేగంతో వస్తున్న ప్రొపిలీన్ గ్యాస్ ట్యాంకర్ అదుపుతప్పి ఘాట్ రోడ్డులో బోల్తా పడింది. అత్యంత ప్రమాదకరమైన, మండే స్వభావం గల గ్యాస్ కావడంతో భద్రతా కారణాల దృష్ట్యా అధికారులు వెంటనే ట్రాఫిక్‌ను నిలిపివేశారు. బుధవారం రోజంతా ట్యాంకర్‌లోని గ్యాస్‌ను మరో వాహనంలోకి మార్చే ప్రక్రియ కొనసాగింది. హెవీ డ్యూటీ క్రేన్ల సహాయంతో ట్యాంకర్‌ను రోడ్డుపై నుండి తొలగించిన తర్వాతే వాహనాల రాకపోకలకు లైన్ క్లియర్ అయిందని మహారాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఎస్ఆర్‌డీసీ) అధికారులు వెల్లడించారు. సుమారు 90 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రయాణికులు నరకయాతన అనుభవించారు. సుమారు 20 కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరడంతో మహిళలు, పిల్లలు, వృద్ధులు, ఆహారం, తాగునీరు తదితర సదుపాయాలు లేక గంటల తరబడి వాహనాల్లోనే చిక్కుకుపోయారు. కొందరు పారిశ్రామికవేత్తలు ట్రాఫిక్ నుండి తప్పించుకునేందుకు హెలికాప్టర్లను ఆశ్రయించగా, సామాన్య ప్రయాణికులు మాత్రం ఎముకలు కొరికే చలిలో రోడ్డుపైనే కాలం గడపాల్సి వచ్చింది. ఈ భారీ ట్రాఫిక్ అంతరాయంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఇటువంటి



అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలని కోరారు. ప్రస్తుతం ట్రాఫిక్ సాధారణ స్థితికి చేరుకున్నప్పటికీ, ఘాట్ సెక్షన్‌లో వాహనాల రద్దీ నెమ్మదిగా సర్దుకుంటోందని హైవే పోలీసులు తెలిపారు.

## కుట్రతోనే ప్రధాని సీటును కాంగ్రెస్ ఎంపీలు చుట్టుముట్టారు



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ ఎంపీలు కుట్రతోనే ప్రధాని మోదీ సీటును చుట్టుముట్టారని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆరోపించారు. అందుకే ఆయన భద్రత దృష్ట్యా సభకు రావద్దని ప్రధానికి సలహా ఇచ్చానని చెప్పారు. దీంతో ప్రసంగాన్ని మోదీ రద్దు చేసుకున్నారని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై ప్రధాని మోదీ లోక్‌సభలో బుధవారం ప్రసంగించాల్సి ఉన్నది. అయితే దీనికి ముందు సభలో గందరగోళం చెలరేగింది. ప్రతిపక్షాలకు చెందిన మహిళా ఎంపీలు ప్రధాని సీటు ముందు నిల్చొని నిరసన తెలిపారు. ఈ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ వాయిదా పడింది. కాగా, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ సంఘటనపై సభలో గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష ఎంపీలు తన చైర్‌ను చుట్టుముట్టి దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపించారు. ప్రధాని ప్రసంగ సమయంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష ఎంపీలు గందరగోళం సృష్టించడానికి ప్రయత్నించవచ్చని తనకు ముందే సమాచారం ఉన్నట్లు తెలిపారు. 'కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు ప్రధానమంత్రి సీటు వద్దకు వెళ్లి ఊహించని సంఘటనకు పాల్పడవచ్చని నాకు విశ్వసనీయ సమాచారం అందింది. అలాంటి సంఘటన జరిగి ఉంటే, అది దేశ గౌరవానికి తీవ్ర నష్టం కలిగించి ఉండేది. అందుకే ప్రధానమంత్రిని పార్లమెంటుకు రావద్దని నేను కోరా' అని అన్నారు. మరోవైపు రాజకీయ విభేదాలను స్పీకర్ కార్యాలయం వరకు తీసుకురావడం ఈ సభ సంప్రదాయం కాదని స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. లోక్‌సభలో బుధవారం జరిగిన సంఘటన పార్లమెంటు చరిత్రలో ఒక మాయని మచ్చ అని అన్నారు.

## బొగ్గు గనిలో పేలుడు.. 10 మంది మృత్యువాత



మేఘాలయలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తాష్ఖె ప్రాంతంలోని ఓ బొగ్గు గనిలో గురువారం పేలుడు సంభవించడంతో, కనీసం 10 మంది కార్మికులు మరణించారు. ఈ దుర్ఘటనతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. వార్తా సంస్థల కథనాల ప్రకారం, గని లోపల ఈ పేలుడు జరగడంతో కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులంతా అసోం రాష్ట్రానికి చెందిన వలస కార్మికులుగా అధికారులు అనుమానిస్తున్నారు. వీరిలో ఒకరిని కటిగొరా ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మిగతా వారి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ దుర్ఘటన గురించి తెలియగానే మేఘాలయ పోలీసులు, సహాయక బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గనిలోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయి. మేఘాలయలో తరచూ జరుగుతున్న చట్టవిరుద్ధమైన 'ర్యాట్–హోల్' మైనింగ్ వల్లే ఇలాంటి ప్రమాదాలు పునరావృతం అవుతున్నాయని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు ప్రారంభమైంది. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

## బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో బంగ్లాదేశ్‌తో సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం కోసం కేంద్రానికి భూమి ఇచ్చేందుకు సిద్ధమని తెలిపారు. అయితే అంతకంటే ముందు బీఎస్ఎఫ్ అధికార పరిధిని 15 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్లకు పెంచుతూ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సరిహద్దులో కంచె ఏర్పాటును అడ్డుకుంటోందని కేంద్రం, బీజేపీ నేతలు చేసిన ఆరోపణలను ఆమె కొట్టిపారేశారు. బీఎస్ఎఫ్‌తో సహా అన్ని కేంద్ర సంస్థలు, ఏజెన్సీలకు ఇప్పటికే భూమిని అందించామని తెలిపారు. దేశ భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మమతా బెనర్జీ అన్నారు. కంచె విషయంలో భూమి అనేది సమస్య కానే కాదని అన్నారు. ఎంత భూమి అవసరమైతే అంత కేటాయిస్తామని, కానీ బీఎస్ఎఫ్ అధికార పరిధిపై నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. కంచె విషయంలో కొన్ని వాస్తవాలనే బీజేపీ ప్రజల ముందు ఉంచుతోందని ఆరోపించారు. రాష్ట్రం ఇప్పటికే ఎంత భూమిని ఇచ్చిందనే వివరాలను కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బెంగాల్‌లో చొరబాట్లు ముప్పుగా పరిణమించాయని, కంచె కోసం భూమి కోరుతూ కేంద్రం పలుమార్లు లేఖలు రాసినా ప్రభుత్వం సానుకూలంగా స్పందించలేదని ప్రతిపక్ష నేత సువెందు అధికారి ఆరోపించారు. అయితే చొరబాట్లపై సాక్ష్యాలను చూపించాలని మమతా బెనర్జీ సవాల్ చేశారు. కంచె కోసం ఇప్పటికే కేటాయించిన భూమిలో ముందుగా పనులు పూర్తి చేయాలని సూచించారు.

## అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందంపై త్వరలో ఉమ్మడి ప్రకటన

భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందంపై త్వరలో ఉమ్మడి ప్రకటన ఉంటుందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. రెండు దేశాల మధ్య జరిగిన అతిపెద్ద ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో ఇది మొదటి అంకమని ఆయన అన్నారు. రెండు దేశాల నుంచి వచ్చే వారంలో సంయుక్త ప్రకటన వెలువడుతుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఒప్పందానికి సంబంధించి ముసాయిదా తుది రూపు సిద్ధమవుతోందని పీయూష్ గోయల్ అన్నారు. ఈ ఒప్పందానికి సంబంధించి మార్చి నెల మధ్యలో సంతకాలు జరిగే అవకాశముందని వెల్లడించారు. ఉమ్మడి ప్రకటన వెలువడిన అనంతరం, భారతదేశంపై సుంకాలను 18 శాతానికి తగ్గిస్తూ అమెరికా ఒక కార్యనిర్వాహక ఉత్తర్వును విడుదల చేస్తుంది. మూడు రోజుల క్రితం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడడం తెలిసిందే. అనంతరం ట్రంప్ "భారతదేశానికి చెందిన ఉత్పత్తులపై ఇక నుంచి అమెరికాలో 18 శాతం సుంకాలు మాత్రమే ఉంటాయి" అని పోస్టు చేశారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి ఆమోదం తెలిపినట్టు ప్రకటించారు.

# గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు హైకోర్టులో ఊరట

-మొదటిపేజీ తరువాయి

స్వాగతించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. ఎన్ని కుట్రలు పన్నినా న్యాయపోరాటంలో విజయం సాధించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన 563 మంది గ్రూప్-1 అభ్యర్థులకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలి గ్రూప్-1 అధికారులైన మీరంతా రాష్ట్ర పునర్నిర్మాణానికి అంకితం కావాలని పిలుపునిచ్చారు.

**ఇవీ కేసు పూర్వపరాలు**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) 2024 ఫిబ్రవరిలో గ్రూప్-1లో 563 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను జారీ చేసింది. 2024 అక్టోబరు 21వ తేదీ నుంచి 27 వరకు ప్రధాన పరీక్షలు(మెయిన్స్) జరిగాయి. మార్చి 30న ప్రధాన పరీక్షలో అన్ని పేపర్లకు హాజరైన 21,085 మంది అభ్యర్థుల మార్కులను టీజీపీఎస్సీ ప్రకటించింది. అర్హత పరీక్ష ఇంగ్లీష్‌తో పాటు ప్రధాన పరీక్షలైన ఆరు పేపర్ల మార్కులను వెల్లడించింది. అయితే టీజీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్‌లో జవాబు పత్రాల మూల్యాంకనం, ఎగ్జామ్ సెంటర్ల కేటాయింపులో అవకతవకలు, తెలుగు మాధ్యమంలో జవాబులు రాసిన వారికి అన్యాయం జరిగిందంటూ పలువురు అభ్యర్థులు కొద్ది రోజుల క్రితం హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు సుదీర్ఘ విచారణ చేపట్టి తీర్పును వెలువరించారు. ఆన్సర్ పేపర్లు దిద్దిన వారిలో ఎక్కువ మందికి తెలంగాణ చరిత్రపై అవగాహన లేదని, దానివల్ల మార్కుల కేటాయింపులో అన్యాయం జరిగిందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు హైకోర్టులో వాదనలు వినిపించారు. సబ్జెక్ట్ నిపుణులతోనే జవాబు పత్రాల ముల్యాంకనం జరిగిందని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరపు న్యాయవాది న్యాయస్థానానికి తెలిపారు.

**సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసిన సీజే ధర్మాసనం**

అభ్యర్థుల పిటిషన్లపై విచారణ ముగిసిన తరువాత జవాబు పత్రాలు తిరిగి మూల్యాంకనం చేయాలని లేకుంటే మరోసారి పరీక్ష నిర్వహించాలంటూ హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం కొద్ది రోజుల క్రితం తీర్పును వెలువరించింది. ఈ తీర్పుపై టీజీపీఎస్సీ అప్పీలు చేయగా సింగిల్ జడ్జి తీర్పు అమలును హైకోర్టు నిలిపివేసింది. దీంతో కమిషన్ తుది ఎంపికకు సంబంధించిన ఫలితాలను వెల్లడించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గ్రూప్-1 పోస్టుల నియామకాలు చేపట్టడం ఇదే తొలిసారి. తుది ఎంపికలు హైకోర్టు తుది తీర్పునకు లోబడి ఉంటాయని టీజీపీఎస్సీ ప్రకటించింది.

మెయిన్స్ జవాబు పత్రాలు మరోసారి మూల్యాంకనం చేయాలని హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ ఇచ్చిన తీర్పుపై టీజీపీఎస్సీ, ఎంపికైన అభ్యర్థుల అప్పీల్ చేశారు. గతంలో విచారణ జరిపిన ధర్మాసనం తాజాగా తీర్పును వెలువరించింది. సింగిల్ జడ్జి బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ తాజాగా ఆదేశాలు జారీచేసింది. దీంతో గ్రూప్-1కు ఎంపికై ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు భారీ ఊరట లభించినట్లయింది. గ్రూప్-1 నియామకాలకు సంబంధించి సుదీర్ఘ కాలంగా సాగుతున్న కేసులో తాజాగా హైకోర్టు తీర్పుతో ఎంపికైన అభ్యర్థుల భవితవ్యంపై అనిశ్చితి తొలగిపోయింది.

# దొడ్డు బియ్యానికి రాని టెండర్లు

## గౌడన్లలో 24 లక్షల టన్నులు.. త్వరలో మరో 12 లక్షల టన్నులు..

**హైదరాబాద్ :** దొడ్డుబియ్యం వదిలించుకునేందుకు పౌరసరఫరాల శాఖ మల్లగుల్లాలు పడుతోంది. ఇప్ప టికే మూడేండ్లుగా మూలుగుతున్న 1.5 లక్షల టన్నుల దొడ్డు బియ్యాన్ని ఎలాగైనా వదిలించుకుందామని చూసేంతలో.. మరో 24 లక్షల టన్నుల దొడ్డు బియ్యం క్యూలో ఉన్నాయి. ఇదీ కాకుండా.. వచ్చే ఏప్రిల్‌లో మరో 12 లక్ష ల టన్నుల దొడ్డు బియ్యం రానున్నాయి.. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకుంటే.. నష్టం మా ట అటుంచితే.. అసలుకే మోసం వచ్చే పరిస్థితి కనపడుతోంది.దీంతో పౌర సరఫరాల విభా గం ఎలాగైనా ఈ దొడ్డురకం బియ్యం ఇబ్బందులను అధిగమించాలనే ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. తక్కువ నష్టంతో అయినా ఫరవాలేదు.. పూర్తిగా నష్టపోకుండా చూసుకుంటే అదే పదివేలు అనే పరిస్థితి నెలకొంది. దీనిపైనే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్ర ఆలోచన చేస్తున్నారు. అటు ప్రజాధనాన్ని నష్టపోకుండా.. ఇటు సర్కారుకు భారం కాకుం డా.. వీలైనంత తక్కువ నష్టంతో బయటపడే మార్గాలను మంత్రి ఉన్నతాధికారులతో సమాలోచనలు చేస్తున్నారు. గడిచిన మూడేండ్లుగా 1.5 లక్షల టన్నుల దొడ్డు రకం బియ్యం గోదాముల్లో మూలుగుతున్నాయి. ప్రజలకు పూర్తిగా సన్నరకం బియ్యం అందిస్తున్న నేపథ్యంలో.. రాష్ట్రంలోని రైతుల నుంచి సేకరించిన దొడ్డురకం ధాన్యా న్ని మిల్లింగు చేసిన తరువాత.. సెంట్రల్ కోటా కింద ఎఫ్‌సీఐకి బియ్యం ఇచ్చిన తరువాత కూడా 1.5 లక్షల టన్నుల దొడ్డు బియ్యం మిగిలాయి. వాస్తవానికి మొత్తం ఖర్చు చూసుకుం టే.. కిలో రూ. 36.50 పైసలు పడింది.అయితే, మూడేండ్ల నుంచి కిరాయి చెల్లించి.. వీటిని గోదాముల్లో రక్షిస్తున్నారు. కొంత మొ త్తం రేషన్ డీలర్ల వద్ద, ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద ఉన్నాయి. మూడేండ్లుగా అలాగే ఉండటంతో ఇందులో సుమారు 15 నుంచి 20 వేల టన్నుల బియ్యం ఇప్పటికే ఎలుకలు, పందికొక్కులు బారినపడి, అలాగే ముక్కిపోయి నట్టుగా అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మిగతావికూడా ఎందుకూ పనికిరానివిగా మారకముందే.. ఏదో ఒక ధర కు విక్రయిస్తే.. తక్కువ నష్టంతో బయటపడ వచ్చనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం కిలో రూ. 24 చొప్పున టెండర్ పిలిచింది.అయితే దీనికి కూడా ప్రైవేటు వ్యాపారస్తులు స్పందించలేదు. అంత ధర తాము పెట్టలేమని ముందుకు రాలేదు. దీనితో ఇప్పుడు మరో రూ. 2 తగ్గిం చి.. కిలోకు రూ. 22తో టెండర్లు పిలవడానికి ప్రయత్నాలు మొదలెట్టింది. మొత్తంగా చూసుకుంటే.. 1.5 లక్షల టన్నుల బియ్యంను రూ. 22 తో అమ్మివేస్తే (రూ. 36.50 పైసలకు కిలో చొప్పున కొనుగోలు చేశారు) ఎంత లేదన్నా సుమారు రూ. 180 నుంచి రూ. 200 కోట్ల వరకు ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుంది.అయితే, ఈ నష్టం గురించి ఆలోచిస్తూ.. మరిం త జాప్యం చేస్తే.. మొత్తం బియ్యమే పనికిరాకుండా పోయే ప్రమాదం ఉంది. అలా జరిగితే మొత్తం బియ్యాన్ని సముద్రంలో పారబోయాల్సిందే గానీ.. ఎవరు రూపాయికి కూడా కొన రు. దానికంటే.. రూ. 200 కోట్ల నష్టంతోనైనా ఈ బియ్యాన్ని అమ్మివేయడమే లాభదాయకమని ప్రభుత్వం భావిస్తోంది. మూడేండ్ల కిందటి దొడ్డు బియ్యం పరిస్థితి ఇలా ఉంటే.. మరో ప్రమాదం సివిల్ సప్లు శాఖను వేధిస్తోంది.



గడిచిన రెండు సీజన్లలోనూ రైతుల పండించిన దొడ్డురకం ధాన్యా న్ని కొనుగోలు చేసిన సివిల్ సప్లు విభాగం.. కేంద్రం కోటా కింద ఎఫ్‌సీఐకి పంపించాల్సిన బియ్యాన్ని పంపించింది. అయినా.. ఒక్కో సీజన్‌లో సుమారు 12 లక్షల టన్నుల దొడ్డు బియ్యం అలాగే ఉన్నాయి. అంటే మొత్తం 24 లక్షల టన్నుల దొడ్డు బియ్యం గోదాముల్లో రెడీగా ఉన్నాయి. వాటి పరిస్థితి ఏంటనే ప్రశ్నకూడా ఉదయిస్తోంది.దీనిగురించి ఆలోచి స్తుండగానే.. ఈ ఏప్రిల్‌లో.. (ఈ రబీ పంట) మరో 12 లక్షల టన్నుల దొడ్డు బియ్యం రానున్నాయి. అంటే.. ఏప్రిల్-మే నాటికి మొత్తం 36 లక్షల టన్నుల దొడ్డు బియ్యం అందుబాటులో ఉండనున్నాయి. మూడేండ్ల కిందటి 1.5 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని వదిలించుకోవ డానికే నానా తంటాలు పడుతున్న పౌరసరఫరాల శాఖ.. రాబోయే నాలుగై దు నెలల్లో 36 లక్షల టన్నుల దొడ్డు బియ్యా న్ని ఏం చేయాలనేది ఇప్పటి నుంచే తొలుస్తున్న ప్రశ్న.ఇప్పటి వరకు పరిస్థితిని పరిశీలిస్తే.. 1.5 లక్షల టన్నుల దొడ్డు బియ్యాన్ని రూ. 22లకే అమ్మితే.. సుమారు రూ. 200 కోట్ల నష్టం వస్తుంది. అదే విధంగా 36 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని కూడా అమ్మితే మొత్తం సుమారు రూ. 7000 కోట్ల నష్టం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రైతుల నుంచి దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేసి, మిల్లింగ్ చేసి, గోదాములకు తరలించే వరకు ఒక్కో కిలోకు రూ. 36.50 పైసలు ఖర్చు అవుతుంది. అవే దొడ్డు బియ్యా న్ని కిలోకు రూ. 22 లకే అమ్మివేస్తే.. ఎంత లేదన్నా సుమారు రూ. 5000 కోట్లు నష్టపోయినట్టే. దీనితోపాటు వడ్డీ నష్టం కూడా సుమారు రూ. 1000 కోట్ల వరకు ఉంటుంది. వీటన్నింటినీ అమ్మకం పూర్తయి కొనుగోలు చేసినవారు తీసుకెళ్లే వరకు గోదాములకు కిరాయి రూపంలో మరో రూ. 350 కోట్ల వరకు ఖర్చవుతుంది. అంటే ఏతావాతా చూసుకుంటే.. మొత్తం సుమారు రూ. 7000 కోట్ల నష్టం వాటిల్లక తప్పని పరిస్థితే కనపడుతోంది. అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉండకతప్పదు. ఎందుకంటే.. ఏమాత్రం ఆలస్యం చేసినా.. ఇవన్నీ ముక్కిపోయి.. పనికిరాకుండా పోతే.. మొత్తానికి మొత్తమే మునిగిపోయే పరిస్థితి తలెత్తు తుంది. రూ.7వేల కోట్ల నష్టాన్ని భరిస్తే.. ఇం కో రూ. 7 వేల నుంచి రూ. 8 వేల కోట్లన్నా వస్తాయి. లేదంటే.. మొత్తం సుమారు రూ. 14 వేల నుంచి రూ. 15 వేల కోట్లు మొత్తం మునిగిపోక తప్పదు.ప్రస్తుతం మన రాష్ట్రంతో పాటు.. పక్క రాష్ట్రాల్లో.. సమీప దేశాల్లోనూ దొడ్డు బియ్యానికి డిమాండ్ లేదు. మన రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం సన్నబియ్యమే రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తోంది. ఇక సంక్షేమ హాస్టళ్లలోనూ సరేసరి సన్నబియ్యంతోనే భోజనాలు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రైతాంగం సన్న రకం ధాన్యం పండించే దిశగా కొంతమేర మళ్లినప్పటికీ.. పూర్తిగా ఇంకా మరలలేదు. దీనితో ప్రతి సీజన్‌లోనూ వస్తున్న దొడ్డు రకం ధాన్యాన్ని ప్రభుత్వం కొనకతప్పని పరిస్థితి నెలకొంది.సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్‌ను ప్రభుత్వం ఇస్తోంది. దీనితో సుమారు 8 జిల్లాల్లో ఎక్కువ మంది రైతులు సన్నరకం ధాన్యం వైపు మళ్లారు. మిగిలిన జిల్లాల్లోనూ రైతాంగాన్ని దొడ్డు రకం నుంచి సన్నరకం ధాన్యం వైపు మళ్లించాల్సిన అవసరం ఉంది. ఇలా ప్రతియేటా నష్టపోయేకన్నా.. అసలు రైతాంగానికి అవ గా హన కల్పించి.. వారిని దొడ్డు ధాన్యం నుంచి సన్న ధాన్యం దిశగా మళ్లిస్తే అందరికీ మంచిదనే ఆలోచనలో పౌరసరఫ రాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉన్నట్టు సమాచారం.

## మున్సిపల్ ఎన్నికల్లో రెబల్స్ బెడద

-మొదటిపేజీ తరువాయి

మార్పు లేదు. వారి కారణంగా పలుచోట్ల తమ గెలుపోటములు తారుమారయ్యే అవకాశం ఉందని పార్టీల అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

**సనేమిరా అనడంతో :** టికెట్ల కేటాయింపు నుంచి మొదలైన వివాదాలు, నామినేషన్ల ఉపసంహరణ నాటికి తారాస్థాయికి చేరుకున్నాయి. పలుచోట్ల బీ-ఫాంలు చేతికందని ఆశావాహూలు తమ పార్టీ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. కొన్నిచోట్ల ఇవి తారస్థాయికి చేరి ఆత్మహత్యలు చేసుకుంటామనే స్థాయి వరకు వెళ్లింది. వివిధ సమీకరణలు, అభ్యర్థులకున్న పట్టును అంచనావేసి బీ-ఫాంలను ఇచ్చారు. టికెట్ రానివారిలో చాలామంది అప్పటికే ఎన్నికల ప్రచారంలోకి దిగడం, ఎన్నికల షెడ్యూల్ నుంచి వార్డుల్లో పర్యటిస్తూ పోటీలో ఉంటామని ప్రజలను కలవడంతో నామినేషన్ల ఉపసంహరణలకు వారు సనేమిరా అన్నారు.

**పలు ప్రాంతాల్లో ఇలా :**

కరీంనగర్ కార్పొరేషన్‌లోని 3 డివిజన్లలో బీజేపీకి తిరుగుబాటు అభ్యర్థులు ఉన్నారు. తమకు టికెట్ నిరాకరించారని వారు ప్రచారంలో ముందుకెళ్తున్నారు. కాంగ్రెస్ పార్టీలోనూ 3 డివిజన్లలో సై అంటే సై అనేలా పోరుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 467 డివిజన్లు, వార్డుల్లో దాదాపు 50 చోట్ల పార్టీలకు ఈ బెడద ఉంది. ఖమ్మం జిల్లాలోని వైరాలో 8 వార్డులలో 9 మంది అధికార పార్టీకి రెబెల్స్‌గా ఎన్నికల బరిలో ఉన్నారు. సత్తుపల్లిలో ఒక వార్డులో, కల్లూరులో రెండుచోట్ల భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) తిరుగుబాటు అభ్యర్థులు రంగంలో నిలిచారు. సూర్యాపేటలో కాంగ్రెస్‌లో 8 మంది, బీఆర్ఎస్‌లో 3, నల్గొండ కార్పొరేషన్‌లో మూడు పార్టీల తరఫున ఒక్కో డివిజన్‌లో ఒకరు చొప్పున తిరుగుబాటు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. తిరుమలగిరిలో కాంగ్రెస్ నుంచి నలుగురు, భారత రాష్ట్ర సమితి నుంచి ఒకరు రెబల్ అభ్యర్థులున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జగన్ పార్టీకి రిజైన్ చేశారు. కల్వకుర్తిలోని 11వ వార్డులో నామినేషన్ వేసినప్పటికీ టికెట్ దక్కలేదు. దీంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని వడ్డేపల్లిలో భారత రాష్ట్ర సమితి టికెట్లు రాని 9 మంది ఏఐఎఫ్‌బీ నుంచి పోటీలో ఉన్నారు. టికెట్ రాకపోవడంతో వనపర్తి జిల్లాలోని పెబ్బేరు 3 వార్డులో మాజీ కౌన్సిలర్ సువర్ణ, ఆమె భర్త కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు వెంకట్రాములు ఇద్దరూ ఎన్నికల బరిలో ఉంటూ ప్రచారాన్ని సాగిస్తున్నారు. మెదక్ కాంగ్రెస్‌లో ముగ్గురు, బీఆర్ఎస్ ఒకరు అసమ్మతి రాగం వినిపిస్తున్నారు. సంగారెడ్డి, నారాయణఖేడ్, సదాశివపేట, జహీరాబాద్, గడ్డిపోతారం, అందోలు బల్దియాల్లో తిరుగుబాటు అభ్యర్థుల బెడద ఎక్కువగా ఉంది. మరోవైపు సంగారెడ్డిలో ముగ్గురు కాంగ్రెస్ నాయకులను సస్పెండ్ చేశారు. జహీరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి 15 మంది, భారత రాష్ట్ర సమితికి ఆరుగురు రెబల్ అభ్యర్థులున్నారు. ఉమ్మడి వరంగల్‌లో 260 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీకి 26 మంది రెబల్ అభ్యర్థులు ఉన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌లో కాంగ్రెస్ నుంచి ఏడుగురు తిరుగుబాటు అభ్యర్థులు బరిలో నిలిచారు. రెబల్ అభ్యర్థుల కారణంగా తమ భవితవ్యం తారుమవుతుందని ఆయా పార్టీల తరఫున పోటీ చేస్తున్న అభర్థులు వాపోతున్నారు.

## ఉచిత కరెంటు దేశానికి ఆదర్శం

-మొదటిపేజీ తరువాయి

పడక గదుల ఇళ్లు కూడా కట్టించలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన అందిస్తుంటే విషం చిమ్ముతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని కుటుంబం మొత్తం దాడికి దిగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదికి 2 లక్షల ఇళ్లు కట్టినా పదేళ్లలో 20 లక్షల ఇళ్లు కట్టే పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు.

**ఏం ఇవ్వడానికి దిల్లీ నేతలను తెచ్చారు**

ఉచిత కరెంటు దేశానికి ఆదర్శమైందని, ఉచిత కరెంటు కాంగ్రెస్ పేటెంట్ అని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని అన్నారు. పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా చేస్తామని మోదీ చెప్పారని, మూడుసార్లు మోదీ ప్రధాని అయినా పాలమూరును జాతీయ ప్రాజెక్టు చేయలేదని గుర్తు చేశారు. కాళేశ్వరం జాతీయ ప్రాజెక్టు ఇవ్వలేదని, మెట్రో, మూసీకి నీళ్లు ఇవ్వలేదని పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్ పూర్తిపై స్పష్టత లేదని, ఏం ఇవ్వడానికి దిల్లీ నేతలను తెచ్చారని, బీజేపీ జాతీయ అధ్యక్షుడు గాడిద గుడ్డు తెచ్చారు తప్ప అణాపైసా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.

**తామే గెలుస్తామని బీఆర్ఎస్ రంకెలేస్తోంది**

బీజేపీ హామీలు అమలు చేయకుండా ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారని, బీఆర్ఎస్, బీజేపీ బంధం ఫెవికాల్, వీణా-వాణి బంధం కాదా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇటీవల ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ చచ్చి అవయవదానం చేసిందని, ఓట్లు, సీట్లు బీఆర్ఎస్ దానం చేసి 8 చోట్ల బీజేపీ ఎంపీలను గెలిపించారని, 8 చోట్ల డిపాజిట్లు కోల్పోయినా తామే గెలుస్తామని బీఆర్ఎస్ రంకెలేస్తోందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరాన్ని ఏటీఎంగా మార్చారని మోదీ, అమిత్‌షా స్వయంగా చెప్పారు. కాళేశ్వరంపై కమిషన్ వేసి నిందితులను అరెస్టు చేయాలని అసెంబ్లీలో నిర్ణయించామని, అసెంబ్లీ తీర్మానం కేంద్రానికి పంపిస్తే ఇప్పటికీ సీబీఐ విచారణ చేపట్టలేదని, కేసీఆర్, హరీశ్‌రావును అరెస్టు చేయాలని అసెంబ్లీలో తీర్మానిస్తే సీబీఐ విచారణ లేదని వివరించారు. "ఉచిత కరెంటు దేశానికి ఆదర్శమైంది. ఉచిత కరెంటు కాంగ్రెస్ పేటెంట్. రైతులకు ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుంది. పాలమూరు జిల్లాలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ప్రచారానికి తీసుకువచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారానికి ప్రధాని సహా దేశం మొత్తం నేతలను తీసుకురండి. బీజేపీ అందరినీ ప్రచారానికి తెచ్చినా ఒక్క మున్సిపాలిటీ అయినా గెలుస్తారా?. కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో బీజేపీకి చూపిస్తాం. పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా చేస్తామని మోదీ చెప్పారు. ఏం ఇవ్వడానికి దిల్లీ నేతలను తెచ్చారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు గాడిద గుడ్డు తెచ్చారు తప్ప అణాపైసా ఇవ్వలేదు."

## మరో రెండేళ్లలో కేసీఆర్ సీఎం అవుతారు

-మొదటిపేజీ తరువాయి

వాటిని అమలు చేయలేదని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్యాణ లక్ష్మి ఇవ్వలేదు కానీ బంగారం ధర మాత్రం భారీగా పెరిగిందని అన్నారు. అప్పుడు బంగారం ఆశపెట్టిన ముఖ్యమంత్రి ఇప్పుడు మాట్లాడటం లేదని విమర్శించారు. కేసీఆర్, బీఆర్ఎస్ నాయకులపై తిట్ల వర్షం కురిపించడం తప్ప రేవంత్ రెడ్డికి తెలిసిందేమీ లేదని అన్నారు. ఈ రెండున్నరేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్‌లో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ఆరోపించారు. ఎన్నికల తర్వాత రైతు బంధు ఇస్తామని ముఖ్యమంత్రి అంటున్నారని, కానీ ఈ నెల 11 లోపు ఇవ్వకపోతే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధైర్యం ఉంటే అభివృద్ధి విషయంలో కేసీఆర్‌తో పోటీ పడాలని సవాల్ చేశారు.

# ప్రధానపార్టీలకు రెబల్స్ టెన్షన్

**అదిలాబాద్ :** మంచిర్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు అభ్యర్థుల్లో వేడిని రేకిత్తిస్తున్నాయి. జిల్లాలోని కార్పొరేషన్ తో పాటు నాలుగు మున్సిపాలిటీల్లోని 149 వార్డులకు 1061 మంది అభ్యర్థుల లో 368 మంది విత్ డ్రా కాగా 693 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. మరోవైపు ఇండిపెండెంట్ల రూపంలో ప్రధాన పార్టీలకు రెబల్స్ బెడద ఎక్కువగా ఉండటంతో ఒకింత ఆందోళనకు గురవుతున్నారు. ఓట్లు చీల్చితే ఇతరులకు లబ్ధి చేకూరే అవకాశం ఉండటం తో రాత్రిళ్లు రెబల్స్‌ను బుజ్జగించి తమకు సపో ర్టు చేయమని బతిమిలాడుతు న్నారు. జిల్లాలోని మంచిర్యాల కార్పొరేషన్, బెల్లంపల్లి, చెన్నూర్, క్యాతనపల్లి, లక్షెట్టిపేట మున్సి పాలిటీల్లోని 149 స్థానాలకు 1061 మంది అభ్యర్థులు 1177 నామినేషన్లు ఆమోదం పొం దాయి. మంగళ వారం బీ ఫారంల అందజేత, విత్ డ్రాల అనంతరం ప్రధాన పార్టీల నుంచి రెబల్ గా వేసిన అభ్యర్థులు, బీ ఫారంలు ఇవ్వని అభ్యర్థులంతా ఇండిపెండెంట్లుగా బరి లో ఉన్నారు. ఇండిపెండెంట్ల సంఖ్య 135 నుంచి 168 (మంచిర్యాలలో 18 మంది, బెల్లంపల్లిలో 66, చెన్నూర్ లో 38, క్యాతనపల్లిలో 35, లక్షెట్టిపేటలో 11) కి పెరిగింది.ఈ ఎన్నికలలో రెబల్స్ ప్రభావం అధికార పార్టీ అభ్య ర్థులపైన పడే అవకాశం ఎక్కువ ఉండనుందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కార్పోరేషన్, మున్సిపాలిటీల్లో కాం గ్రెస్ నుంచి 148 మంది, బీఆర్ఎస్ నుంచి 139 మంది, బీజేపీ నుంచి 132, ఆల్ ఇండియా ఫార్వర్డ్ పార్టీ (ఏఐఎఫ్బీ) నుంచి 28, బీఎస్పీ నుంచి 18, సీపీఐ నుంచి 17, జనసేన పార్టీ నుంచి 16,ఆప్ నుంచి తొమ్మిది, సీపీఎం నుంచి ఆరుగురు, ఏఐఎంఎం నుంచి నలుగురు, ఇతర గుర్తింపు పొందిన పార్టీల నుంచి ఎనిమిది మంది పోటీ చేస్తుండగా ఇం డిపెండెంట్లు 168 మంది బరిలో నిలబడ్డారు. మంచిర్యాలలో 60 డివిజన్‌లు ఉండగా కేవ లం 18 మంది ఇండిపెండెంట్లుగా పోటీ చేస్తుండగా బెల్లంపల్లిలో అత్యధికంగా 66 మంది, చెన్నూర్‌లో 38, క్యాతనపల్లిలో 35, లక్షెట్టిపేటలో 11 మంది పోటీపడుతున్నారు.మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు 362 మంది నామినేషన్లు వేసి 122 మంది విత్ డ్రా చేసుకోగా 240 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి 59 మంది, బీఆర్ఎస్ నుంచి 58, బీజేపీ నుంచి 58, ఆప్ నుంచి 8 మంది, బీఎస్పీ నుంచి ఏడుగురు, ఏఐఎంఎం నుంచి రెండు, సీపీఎం నుంచి రెండు, ఏఐఎఫ్బీ నుంచి 18, సీపీఐ నుంచి ఒకరు, జనసేన నుంచి నలుగురు, ఇత ర గుర్తింపు పొందిన పార్టీల నుంచి ఐదుగు రు, ఇండిపెండెంట్లు 18 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 34 వార్డులకు 252 మంది అభ్యర్థులు నామినేషన్ వేసి 79 మంది విత్ డ్రా అయ్యారు. ప్రస్తుతం పోటీలో 173 మంది ఉన్నారు. కాంగ్రెస్ నుంచి 34 మంది అభ్యర్థులు, బీఆర్ఎస్ నుంచి 34, బీజేపీ నుంచి 20, బీఎస్పీ నుంచి ఆరుగురు, ఏఐఎంఎం నుంచి ఇద్దరు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్బీ) నుంచి ఒకరు, సీపీఐ నుంచి ఆరుగురు, జనసేన నుంచి ఒక్కరు, ఇతర గుర్తింపు పొందిన పార్టీల నుంచి ముగ్గురు, ఇండిపెండెంట్లు 66 మంది బరిలో ఉండగా చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులకు 154 మంది అభ్యర్థుల నామినేషన్లు వేయగా 47 మంది ఉపసంహరించుకోవడంతో 107 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.కాంగ్రెస్ నుంచి 18 మంది అభ్యర్థులు, బీఆర్ఎస్ నుం చి 18, బీజేపీ నుంచి 18, బీఎస్పీ నుంచి ఒకరు, సీపీఎం నుంచి ఒకరు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్బీ) నుంచి ఐదుగురు, సీపీఐ నుంచి ముగ్గురు, జనసేన నుంచి నలుగురు, ఆప్ నుంచి ఒకరు, ఇండిపెండెంట్లు 38 మం ది పోటీలో ఉన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు 193 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసి ఇందులో 80 మంది విత్ డ్రా కాగా 113 మంది పోటీలో ఉన్నారు.ఇందులో కాంగ్రెస్ నుంచి 22 మం ది, బీఆర్ఎస్ నుంచి 15, బీజేపీ నుంచి 22, బీఎస్పీ నుంచి ఇద్దరు, ఏఐఎంఎం నుంచి రెండు, సీపీఎం నుంచి ఇద్దరు, ఏఐఎఫ్బీ నుంచి నలుగురు, సీపీఐ నుంచి ఏడుగురు, జనసేన నుంచి నలుగురు, ఇండిపెండెంట్లు 35 మంది అభ్యర్థులు, లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులకు వంద మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా ఇందులో 40 మంది ఉపసంహరించుకోవడంతో 60 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు.కాంగ్రె స్ నుంచి 15 మంది, బీఆర్ఎస్ నుంచి 14, బీజేపీ నుంచి 14, బీఎస్పీ నుంచి ఇద్దరు, ఏఐఎంఎం నుంచి రెండు, సీపీఎం నుంచి ఒకరు, జనసేన నుంచి ముగ్గురు, ఇండిపెండెంట్లు 11 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.

# ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం తరపున ఆదుకునేందుకు సిద్ధం

– హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.

మన మీ వార్త05 ఫిబ్రవరి: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో భద్రకాళి మాఢవీధుల కాలనీవాసులు, అధికారులతో కలెక్టర్ సమీక్ష హనుమకొండ: భద్రకాళి మాఢవీధుల నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి మాడవీధుల నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న కుటుంబాలతో డబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కుడా, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇండ్లు కోల్పోతున్న వారు తమ అభిప్రాయాలను కలెక్టర్ కు తెలియజేశారు. ఇండ్లు కోల్పోతున్న తమకు మరొకచోట ఇండ్లు ఇవ్వాలని, కల్పించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రస్తుతం భద్రకాళి మాఢవీధుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, సహకరిస్తున్నందుకు కాలనీ వాసులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం తరఫున ప్రయోజనాలను కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.



ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్, మైనింగ్ ఏడి రవిశంకర్, జి డబ్ల్యూ ఎం సి కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, జీడబ్ల్యుఎంసీ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఇతర అధికారులతో పాటు మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, ఇండ్ల నివాసులు పాల్గొన్నారు.

# ముధోల్ పట్టణ మున్నూరు కాపు కార్యవర్గం ఎన్నిక

భైంసా ఫిబ్రవరి 5మన మీ వార్త జిల్లా ప్రతినిధి

భైంసా లో మున్నూరు కాపు కార్యవర్గాన్ని నియోజకవర్గ మున్నూరు కాపు అధ్యక్షులు రోళ్ళ రమేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా భాస్కరోల్ల లవణ్, ఉపాధ్యక్షులుగా సంగోల్ల ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా గోసుల రాజు, కోశాధికారిగా ఆనందులోల్ల రాజు,సహకార్యదర్శిగా గంగాధరోల్ల విలాస్, సలహాదారులుగా కే .గంగాధర్, రేకు లపల్లి రాజన్న, అయిటోల్ల సాయి నాథ్, ఈడపోల్ల పండరి, సంగొల్ల శ్యామ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. దీంతో నూతనంగా ఎన్ను కున్న సభ్యులు మాట్లాడుతూ.. సంఘం ఐక్యత, సంఘఅభివృద్ధి, కులస్తుల సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని తెలిపారు.





అనంతరం నూతనంగా ఎన్నుకున్న సభ్యులను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మండల మున్నూరు కాపు అధ్యక్షులు గడ్డం సుభాష్, పీఏసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్,యువ నాయ కులు తాటివార్ రమేష్,el MEO కాందోళ్ల శంకర్ పెద్దకాపులు భూషోల్లా దేవన్న, ముత్యలోళ్ల శంకర్, ఇడపొల్ల శంకర్, రోళ్ల బాలాజీ,కాందోళ్ల గంగాధర్,కాందోళ్ల శంకర్,సంగోళ్ళ శ్యామ్, వెంకటాపూర్ పోతన్న, హంగిర్గ భోజన్న, ఇడపోళ్ల లస్మన్న, మున్నూరు కాపు పెద్దలు, సభ్యులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# తూప్రాన్ మున్సిపల్ 14వ వార్డులో బీఆరెస్ కౌన్సిలర్ అభ్యర్థి రచనా ధన్ రాజ్ ప్రచారం







మెదక్ తూప్రాన్ న్యూస్ ఫిబ్రవరి 05 మీ మన వార్త ప్రతినిధి :బి

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలోని 14వ వార్డులో గురువారం వార్డు ఇన్చార్జ్ మల్కాపూర్ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, మాజీ జిల్ల ఎంపీపీలఫోరం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో అభ్యర్థి పోతరాజు రచనా ధనరాజ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తూప్రాన్ మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఓటరుకు వివరించారు.అలాగే ప్రతి ఇంటికి కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలను గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి హామీలతో గద్దెనెక్కి గతంలో ఉన్న సంక్షేమ పథకాలకు తిలోదకాలు





ఇచ్చిందన్నారు.గడచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు.మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి లు బలపరిచిన 14వ వార్డు అభ్యర్థి పోతరాజు రచనా ధనరాజును భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు ఓటర్లను ఇన్చార్జి ఆంజనేయులు గౌడ్ శివంపేట మాజీ ఎంపీపీ హరికృష్ణలు కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు శ్రీకాంత్,గడ్డంశేఖర్, రేపల్లె యాదగిరి, నాగరాజు నరసింహులు,రమేష్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు,యువకులు పాల్గొన్నారు.

# తూప్రాన్ ఒకటవ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృత ప్రచారం



మెదక్ తూప్రాన్ ఫిబ్రవరి 5 మన మీ వార్త ప్రతినిధి

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి అమ్రిన్ షారుక్ తరపున వార్డ్ కాంగ్రెస్ ఇన్చార్జి కమ్మరి శ్రీనివాసాచారి ప్రచారం మొదలుపెట్టారు. తూప్రాన్ లో నియంతృత్వం చాలా పెరిగిపోయిందని, ప్రజాస్వామిక వాతావరణం కోసమే తాను కాంగ్రెస్ తరపున మొదటి వార్డుతో పాటుగా అన్ని వార్డులలో సుడిగాలి పర్యటనలు చేస్తూ ప్రచారం చేస్తానని తెలిపారు. వందలాదిమంది మైనారిటీ యువత, మహిళలు వెంటరాగా శ్రీనివాసాచారి తనదైన ఆకర్షణీయమైన ఉపన్యాసాలు చేస్తూ ప్రజల్లో ఉత్సాహం రేకెత్తించారు. అనేకమంది ముస్లిం పెద్దలు శ్రీమతి అమ్రిన్ షారుక్ కు మద్దతు తెలిపారు. తూప్రాన్ మొదటి వార్డులో నిశ్శబ్ద విప్లవం మొదలయిందని, అవినీతిపరుల, దోపిడీదారుల, భూ ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయని

అసహనం ఓటమి మొదటి లక్షణమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్న అమాయక ఆడపిల్లల గొంతులు పట్టుకోవడం అంటే తూప్రాన్ ను



చెరపట్టడమే అని శ్రీనివాస చారి తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఉపన్యసించారు. తూప్రాన్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండాతో అధికారంలోకి రాగానే గజ్వేల్ స్థాయి అభివృద్ధిని తూప్రాన్ లో తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, విశ్వరాజు, కృష్ణ ఉమర్, నర్సింలు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి మున్సిపాలిటీలో పోలీసుల కవాతు

ఫిబ్రవరి05(మన మీ వార్త తుంగతుర్తి ప్రతినిధి)



తిరుమలగిరి: ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లకు నమ్మకం కలిగించే విధంగా మేమున్నామంటూ నాగారం సర్కిల్ పోలీసు ఆధ్వర్యంలో గురువారంనాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని పలు వార్డులలో నాగారం సిఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు, ఈ సందర్భంగా తిరుమలగిరి పోలీస్ స్టేషన్ నుండి సూర్యాపేట రోడ్, తొర్రూర్ రోడ్ లో కవాతు నిర్వహించారు, ఈ సందర్భంగా సిఐ నాగేశ్వరావు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు ముందు జాగ్రత్త గా ఓటర్లకు ప్రజలకు అండగా మేమున్నామంటూ ప్రదర్శన నిర్వహించారు ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి వివిధ పార్టీల అభ్యర్థులు తమ ప్రచారం నిర్వహించుకోవాలని కోరారు ఎన్నికల్లో ఓటర్లను మభ్య పెట్టే విధంగా ప్రవర్తిస్తూ కులాలు మతాలను రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చ రించారు గ్రామాల్లో ఓటర్లను మభ్య పెట్టే విధంగా ప్రవర్తించే వారికి పట్ల అప్రమత్తంగా ఉండాలని అలాగే పోలీస్ శాఖకు వెంటనే ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఎస్సై గుత్తా వెంకటరెడ్డి, నాగారం ఎస్సై చిరంజీవి జాజిరెడ్డిగూడెం ఎస్సై సైదులు తోపాటు ఏఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## మేడారం జాతర వి వి ఐ పి రహదారిని పరిశీలించిన ... కె.ఎస్.శ్రీనివాసరాజు ఐఏఎస్ సి ఎం ఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ.

మన మీ వార్త 05 ఫిబ్రవరి: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



గురువారం ఎస్.ఎస్.తాడ్వాయి మండలం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు వివిఐపి వాహనాలు వచ్చే రహదారిని, వి వి ఐ పి వాహనాల పార్కింగ్ స్థలాన్ని, మేడారం తాత్కాలిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని కె.ఎస్.శ్రీనివాసరాజు ఐఏఎస్ చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సి ఎం ఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్.శ్రీనివాసరాజు అధికారులతో మాట్లాడుతూ జాతర సమయం లో వివిఐపి వాహనాలు వచ్చే మార్గం లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయో వాటి నివారణ చర్యలు ఏ విధంగా తీసుకోవాలనే అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. 2026 మహా జాతరలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని 2028 జాతరలో సమస్యలు పునరావృతం కాకుండా పకడ్బందీగా ప్రణాళికల సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే జాతరలో భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం ప్రభుత్వం ఇప్పటినుంచే ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేస్తుందని జాతర విజయవంతం చేయడానికి కృషిచేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, ఆర్టీసీ, పంచాయతీ రాజ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, సమక్షంలో పోలింగ్ సిబ్బంది, కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్.........

మెదక్ జిల్లా ప్రతినిధి... ఫిబ్రవరి5:( మన మీ వార్త)



మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది, కౌంటింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ సమక్షంలో గురువారం నిర్వహించారు.



కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న మెదక్, రామాయంపేట, తూప్రాన్, నర్సాపూర్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలోజిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఈడియం సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్ లో యువకుని ఆత్మహత్య





ఫిబ్రవరి 5 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి

వెల్దుర్తి మండలంలోని బస్తాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యవసాయ కూలీ తన ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది.గ్రామానికి మధరబోయిన మహిపాల్ 35 ఉదయం తన ఇంట్లోని ఓగదిలో ఉరివేసుకుని మృతిచెందినట్లు ఎస్సై రాజు తెలిపారు గమనించిన కుటుంబ సభ్యులు కుటుంబ సభ్యులు గదిలోకి చేరుకోని చూడగా అప్పటికే మహిపాల్ మృతి చెందినట్లు తెలిపారు. ఘటనపై భార్యదేవమ్మ తో పాటు కుటుంబ సభ్యులను విచారణ చేపట్టినట్లు ఎస్సై తెలిపారు

## నూతనంగా ఎన్నికైన గౌడ సర్పంచులకు ఘన సన్మానం.....

మెదక్ జిల్లా ప్రతినిధి, కొల్చారం... ఫిబ్రవరి 5:( మన మీ వార్త)

స్థానిక సంస్థల ఎన్నికలలో నూతనంగా ఎన్నిక కాబడిన గౌడ సర్పంచులకు రవీంద్ర భారతిలో ఘనంగా సన్మానించారు. గురువారం నాడుహైదరాబాదులోని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్రంలో



నాయిని వెంకట్ గౌడ్ నుసన్మానిస్తున్న పంజాల జయంతి గౌడ్....


పాతూరి దయాకర్ గౌడ్ నుసన్మానిస్తున్న పంజాల జయంతి గౌడ్.

నూతనంగా ఎన్నికైనటువంటి గౌడ సర్పంచులకు సర్వర్ సర్దాయి పాపన్న సేవా సమితి అధ్యక్షుడు శ్రీ పంజాల జయంతి గౌడ్ ఆధ్వర్యంలో కొల్చారం మండలంలో నూతన సర్పంచులుగా ఎన్నికైనటువంటి అప్పాజీపల్లి గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని) పోతంశెట్టిపల్లి గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ లకు సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు రేఖాగౌడ్, సుప్రజా హాస్పిటల్ ఎండి విజయ్ కుమార్ గౌడ్, తాళ్ల వీరేంద్ర కుమార్ గౌడ్, కుల కంటి ప్రకాష్ గౌడ్, మెదక్ జిల్లా జై గౌడ్ జిల్లా అధ్యక్షులు రామసానిపల్లి అంజా గౌడ్, పొతంశెట్టిపల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు కొమ్ముల రాజా గౌడ్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ కార్యాలయము, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే ఉద్యోగస్తులకు.

మన మీ వార్త05 ఫిబ్రవరి: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ములుగుజిల్లా.ములుగు మునిసిపాలిటీలో ఓటు హక్కు నమోదై ఉండి ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ములుగు జిల్లా కేంద్రంలోని శ్రీయుత జిల్లా కలెక్టర్ గారి కార్యాలయము నందు పోస్టల్ బ్యాలెట్ సహాయక కేంద్రమును ఏర్పాటు చేయడం జరిగింది. కావున పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులు తేది.07.02.2026 మరియు 08.02.2026 తేదీలలో ఓటర్ సహాయత కేంద్రం (ఫెసిలిటేషన్ సెంటర్) ను ఉ. 10.00 గంటల నుండి సా.5.00 గంటల వరకు సందర్శించి తమ ఓటు హక్కును వినియోగించుకోగలరు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే ఉద్యోగులు దరఖాస్తు ఫారం-12 ను నింపి ఎన్నికల విధుల ఆర్డర్ కాపీ మరియు ఎపిక్ కార్డు జతచేయగలరు.



## సంరక్ష సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ లో ప్రపంచ కాన్సర్ దినోత్సవం

మన మీ వార్త 05 ఫిబ్రవరి: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

తేది 4 ఫిబ్రవరి, ప్రపంచ కాన్సర్ దినోత్సవ సందర్భంగా సంరక్ష సూపర్ స్పెసలిటీ హాస్పిటల్,వరంగల్ నందు ఉచత గర్భాశాయ కాన్సర్ స్క్రీనింగ్ వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది, ఈ శిబిరం లో సంరక్ష హాస్పిటల్,గైనిక్ డిపార్ట్మెంట్ కన్సల్టెంట్స్



డా. సంధ్య రాణి గారు, డా. ఉషారాణి గారు, డా. అన్నపూర్ణ గారు డా. పద్మ గారు, డా. మౌనిక గారు పాల్గొని ఉదయం 10.00 నుండి సా. 4.00 వరకు 74మంది పెషేన్ట్స్ ను పరీక్షించి అవసరమైన వారికీ, 27 మందికి ఉచిత పాప్ స్మెయర్ పరీక్షలు మరియు 12 మందికి ల్యాబ్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. హాస్పిటల్ చైర్మన్ డా. ఎన్. శామ్యూల్, వైస్ చైర్మన్ డా. టీ. భాస్కర్, మేనేజింగ్ డైరెక్టర్ డా. చంద్రశేఖర్ ఆర్యా,ఫైనాన్స్ డైరెక్టర్ డా. దినేష్,మెడికల్ సూపరింటెండెంట్ డా. డి. రమేష్ మరియు ఇతర డైరెక్టర్స్, హాస్పిటల్ సిబ్బంది పాలుగోన్నారు. పరీక్షల అనంతరం, మహిళల లందరికి కాన్సర్ అవగాహన కల్పించబడినది.

## అంగన్ వాడీ కేంద్రాలను సందర్శించిన ఎంపీడీవో



ఖానాపురం ఫిబ్రవరి5 (వార్త ప్రతినిధి ) :

ఖానాపురం మండలంలోని మనుబోతుల గడ్డ గ్రామంలోని ప్రైమరీ, హై స్కూల్, అంగన్ వాడీ సెంటర్ లను మండల అభివృద్ధి అధికారి డాక్టర్ వనపర్తి అద్వైత తనిఖీ చేశారు. అంగన్ వాడి సెంటర్ -1 లో రికార్డ్స్ సరిగ్గా మెయింటెన్ చేయడం లేదని ,విధుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు సెంటర్లలో రెండు నెలలుగా చిన్నారులకు అందవలసిన గ్రుడ్లు పంపిణి చేయలేదని విచారణలో తెలిందని ఎంపీడీవో తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అంగన్ వాడీ టీచర్లపై ఐసీడీఎస్ సూపర్వైజర్ కు ,సిడిపిఓ కి ఎంపీడీవో తెలిపారు. అనంతరం ప్రైమరీ స్కూల్, హై స్కూల్ సందర్శించి పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, మిడ్ డే మీల్స్, కంప్యూటర్ సౌకర్యాలను సద్వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం పాఠశాల రికార్డ్స్, కిచెన్ రూమ్ లను పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# 13వ వార్డులో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా లయన్ డాక్టర్ జానకిరామ్ భారీ హామీలు.

- జై జానకి రామన్న నినాదంతో సింహం గుర్తు అభ్యర్థికి మద్దతుగా మహిళల ప్రచారం

మెదక్ తూప్రాన్, ఫిబ్రవరి, 5 మన మీ వార్తా న్యూస్

మెదక్ జిల్ల తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో రాజకీయ వాతావరణం హీట్ పెంచుతోంది. 13వ వార్డు అభ్యర్థిగా బరిలో ఉన్న లయన్ డాక్టర్ జానకిరామ్ ప్రజల మద్దతుతో విజయదిశగా దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా ఆయన సింహం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. 13వ వార్డులో గత ఎన్నో సంవత్సరాలుగా పేరుకుపోయిన లోపాలను పూర్తిగా తొలగించడమే తన ప్రధాన లక్ష్యమని 13వ వార్డు సింహం గుర్తు అభ్యర్థి లయన్ డాక్టర్ జానకిరామ్ స్పష్టం చేశారు.
ప్రస్తుతం వార్డులో మోరీలు, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నల్లా కనెక్షన్లు వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తాను గెలుపొందితే ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. అలాగే మహిళలు, వృద్ధులు, వికలాంగుల సంక్షేమమే తన ప్రాధాన్యత అని తెలిపారు.
13వ వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికీ వితంతు పెన్షన్లు ,ఒంటరి మహిళ పెన్షన్లు వృద్ధాప్య పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు తప్పకుండా అందేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సాధిస్తానని గట్టి హామీ ఇచ్చారు.
లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్‌గా, అలాగే ఉమ్మడి జిల్లా ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడిగా ఎన్నో సంవత్సరాలుగా నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహించి, మానవత్వంతో ఎందరో నిరుపేదలకు అండగా నిలిచిన వ్యక్తిగా లయన్ డాక్టర్ జానకిరామ్ ప్రజల్లో విశేష గుర్తింపు పొందారు.









13వ వార్డులోని అక్కలు, చెల్లెల్లు, అన్నలు, తమ్ముళ్లు ఎవరికైనా ఏ సమస్య వచ్చినా తాను ముందుండి పరిష్కరిస్తానని, ప్రజల మధ్యే ఉండి వారి గొంతుకగా నిలుస్తానని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమం, సేవా భావం ఈ మూడు స్తంభాలపై 13వ వార్డును ఆదర్శ వార్డుగా మార్చడమే తన లక్ష్యమని లయన్ డాక్టర్ జానకిరామ్ స్పష్టం చేశారు. ఆయన వెంట 13వ వార్డు కు చెందిన మహిళా ఓటర్లు పాల్గొని ఈ సారి సింహం గుర్తు కు ఓటేసి జానకన్న ను గెలిపేస్తామని తెలిపారు.

# యువత గొంతు హర్షిత.... జనసేన దూకుడు

- 6 డివిజన్ లో హర్షిత ఎంట్రీ... రాజకీయాలకే షాక్...!
- ప్రజల మధ్యే న్యాయకత్వం.. జనసేన అభ్యర్థి స్పష్టమైన హామీ

శ్రీరాంపూర్,ఫిబ్రవరి 5 (మన మీ వార్త జిల్లా ప్రతినిధి )

మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్‌లో జనసేన పార్టీ తరుపున కార్పొరేటర్ అభ్యర్థిగా కుమ్మరి హర్షిత బరిలోకి దిగడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఎన్నికల ప్రచారంలో హర్షిత గట్టి స్వరంతో ప్రజల ముందుకు రావడంతో డివిజన్‌లో మార్పు గాలులు వీయడం మొదలైంది.
ప్రచార కార్యక్రమంలో హర్షిత మాట్లాడుతూ, “యువతకు అవకాశం ఇవ్వండిఢ ప్రజల తరుపున ప్రశ్నించే ధైర్యమైన గొంతుగా నిలుస్తా” అంటూ తన రాజకీయ పోరాటానికి స్పష్టమైన దిశను ప్రకటించారు.
మాటలకే పరిమితమైన రాజకీయాలు కాదు, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే నాయకత్వం అవసరమని ఆమె స్పష్టం చేశారు.
డివిజన్‌లో ఏళ్ల తరబడి పరిష్కారం కాని డ్రైనేజీ సమస్యలు, వెలుగులు లేని వీధిదీపాలు, తాగునీటి కొరత, గుంతలతో నిండిన రోడ్లపై హర్షిత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇన్ని సమస్యలు ఉన్నప్పటికీ


విస్తృత స్థాయిలో జనసేన పార్టీ 6 డివిజన్ అభ్యర్థి హర్షిత ప్రచారం


ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న హర్షిత

ప్రజలను పట్టించుకోని పాలకులపై ఆమె విమర్శల వర్షం కురిపించారు.
“కార్యాలయాల చుట్టూ తిరిగే నాయకత్వం కాదుఢ ప్రజల మధ్యే ఉండే నాయకత్వం జనసేనది. ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు తెలుసుకుంటా, పరిష్కారం కోసం పోరాడతా” అని హర్షిత హామీ ఇచ్చారు.
“ప్రజల సమస్యలే నా ఎజెండా. మాటల రాజకీయాలు కాదుఢ పని చేసే రాజకీయాలు కావాలి. గెలిస్తే 6వ డివిజన్‌లో పెండింగ్ సమస్యల పరిష్కారమే నా మొదటి ప్రాధాన్యం” అని ఆమె ధీమా ప్రకటించారు.
హర్షిత దూకుడు ప్రచారానికి యువత, మహిళలు, కాలనీవాసుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా యువతలో ఆమెపై నమ్మకం పెరుగుతుండగా, ఈసారి 6వ డివిజన్‌లో మార్పు ఖాయమనే అభిప్రాయం ప్రజల్లో వినిపిస్తోంది.
జనసేన పార్టీ తరుపున కుమ్మరి హర్షిత చేపడుతున్న దూకుడు ప్రచారం డివిజన్ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపుతూ, ప్రత్యర్థి వర్గాల్లో కలవరం సృష్టిస్తోంది. మంచిర్యాల మున్సిపాలిటీ రాజకీయాల్లో 6వ డివిజన్ కీలకంగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# క్రీడాలతోనే.. ఆరోగ్యం పదిలం

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ అజముద్దీన్.

జవహర్ నగర్, మీవార్త ఫిబ్రవరి 5:

క్రీడాలతోనే ఆరోగ్యం మానసిక ఉల్లాసం కలుగుతుందని జవహర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హజముద్దీన్ తెలిపారు. స్పెల్‌బి బి జిల్లా స్థాయి పోటీలను మల్కాజ్గిరి లోని రిసోర్స్ సెంటర్లో గురువారం మండల విద్యాధికారి మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించగా జవహర్ నగర్ విద్యార్థి త్రిశాంక్ స్పెల్ బి డిస్టిక్ లెవెల్ కాంపిటీషన్లో మొదటి బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాజముద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలని క్రీడల వల్ల శారీరక శక్తియే కాకుండా మనోవికాసం పెంపొందించబడుతుందని, తద్వారా విద్యార్థుల్లో పఠనాశక్తి మెరుగుపడుతుందని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి విద్యార్థి ఉన్నతంగా రాణించాలంటే క్రీడలతో పాటు, మానసిక క్రీడలైన స్పెల్ బి, క్విజ్, పజిల్ గేమ్, తదితర మానసిక



వికాసానికి తోడ్పడే క్రీడల పట్ల అభిరుచి పెంచుకోవాలని సూచించారు. అనంతరము స్పెల్ బి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి త్రిశాంకుకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ఎంఈఓ మురళీకృష్ణ, మల్కాజ్గిరి ఎంఈఓ మనోహర్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

**హైదరాబాద్** : తెలంగాణలో గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఈ క్రమంలో తొలి విడతగా రూ.259.36 కోట్లు విడుదలయ్యాయి. కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ చూపి..కేంద్ర ఆర్థిక శాఖతో సంప్రదింపులు జరపడంతో ఈ నిధుల విడుదలకు మార్గం సుగమమైంది. నిధుల కొరతతో ఇబ్బంది పడుతున్న గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఈ నిధులు కొత్త ఊపిరి పోయనున్నాయి. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తి కావడం, నూతన పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టడంతో సాంకేతిక అడ్డంకులు తొలగిపోయాయి. గతంలో పంచాయతీల పదవీ కాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించకపోవడంతో నిధుల విడుదలను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది.

## ఈ నెల 7న మాజీ మంత్రి హరీష్ రావు తూప్రాన్ కు రాక

-మున్సిపల్ ఎన్నికల ప్రచారం
తూప్రాన్ బీఆరెస్ అధ్యక్షులు సతీష్ చారి
-హరీష్ రావు వస్తున్న సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షించిన బీఆరెస్ నాయకులు.

మెదక్ తూప్రాన్ ఫిబ్రవరి 05 మనం మీ వార్త ప్రతినిధి :

ఈ నెల 7న మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని



తూప్రాన్ మున్సిపల్ బీఆరెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్ చారి తెలిపారు.వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7 న సాయంత్రం 3 గంటలకు అల్లాపూర్ చౌరస్తా నుండి బయలుదేరి పెట్రోల్ పంపు నర్సాపూర్ చౌరస్తా సినిమా టాకీస్ రోడ్ కింది వాడ కట్టు గాంధీ బొమ్మ నుండి మజీద్ మీదుగా బస్ స్టాండ్ కు ఎన్నికల ప్రచారంలో భాగంగా ర్యాలీ ఉంటుందని బస్టాండ్ సమీపంలో బహిరంగ సభ ఉంటుందని బీఆరెస్ పార్టీ కార్యకర్తలు బీఆరెస్ అభిమానులు వేల సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి, కల్లూరి హరికృష్ణ,మున్సిపల్ అధ్యక్షులు సర్రాఫ్ సతీష్ చారి,మాజీ మున్సిపల్ చెర్మన్ బొంది రవీందర్ గౌడ్,గొర్రె వెంకట్ రెడ్డి సామల అశోక్, సత్య లింగం, ప్రవీణ్, నర్సింలు, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పరిశీలించారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతాం..

- రైతులు విద్యార్థులు నిరుద్యోగ మహిళల సంక్షేమమే ప్రధాన లక్ష్యం..
- కరీంనగర్లో రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తాం..
- కరీంనగర్ వరంగల్ జంట నగరాల అభివృద్ధికి ప్రత్యేక కృషి..
- డంపు యార్డ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం..
- కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..
- గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని
- బాసర నుండి భద్రాచలం వరకు దేవాలయాలను అభివృద్ధి చేస్తాం..
- టెంపుల్ టూరిజం పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం..
- ధర్మపురి కొండగట్టు దేవాలయాలను అభివృద్ధి చేస్తాం..
- అటవీ ప్రాంతాన్ని ఏ కో టూరిజం గాతీర్చిదిద్దుతాం..
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కరీంనగర్ జిల్లా చొప్పదండిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..
- బహిరంగ సభలో ప్రసంగం..

**మన మీ వార్త 05 ఫిబ్రవరి: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**








దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగ యువత, విద్యార్థులు మరియు మహిళల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ పాలనను సాగిస్తున్నామని స్పష్టం చేశారు.

గురువారం ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. గుమ్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 3.25 గంటలకు చేరుకోగా రాష్ట్ర మంత్రులు. శనసభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విప్ ఆది శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, సంజయ్ కుమార్, మక్కన్ సింగ్, కవ్వంపల్లి సత్యనారాయణ, విజయ రమణారావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.

అనంతరం బహిరంగ సభ వద్ద రూ.45.15 కోట్లతో కరీంనగర్ జిల్లా రామడుగు వెదిర గ్రామంలో నిర్మించనున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 5 కోట్లతో గంగాధర మండలం మధురానగర్ చేపట్టనున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ముఖ్యమంత్రి ప్రసంగంలోని ముఖ్యమైన పాయింట్స్..

కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. అనేక ఏళ్ల నుంచి కరీంనగర్ నగరాన్ని పట్టిపీడిస్తున్న డంప్ యార్డు సమస్యను పరిష్కరిస్తామని. కరీంనగర్ వరంగల్ నగరాలకు మధ్య డంప్ యార్డు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అదేవిధంగా కరీంనగర్ రింగ్ రోడ్డు మంజూరు చేస్తామని తద్వారా కరీంనగర్ అభివృద్ధికి పెద్ద ఎత్తున కృషి జరుగుతుందని పేర్కొన్నారు. కరీంనగర్ తో పాటు వరంగల్ నగరాలను జంట నగరాలు అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.

కరీంనగర్ గడ్డ నుంచే మలిదశ ఉద్యమం ప్రారంభమై తెలంగాణ రాష్ట్ర సాధనకు దోహదపడిందని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లక్షల సంఖ్యలో ఇళ్లను లబ్ధిదారులకు అందించిందని, ఉచిత విద్యుత్ పథకం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా కార్పొరేట్ ఆస్పత్రుల్లో రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత కరెంట్ వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. రాష్ట్రంలో రైతులు విద్యార్థులు నిరుద్యోగులు మహిళల సంక్షేమ లక్ష్యంగా నిరంతరం పాటుపడుతున్నామని పేర్కొన్నారు

వచ్చే విద్యాసంవత్సరం నుండి లా, ఎల్ఎల్ఎం, ఇంజినీరింగ్ కళాశాలలు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. కేవలం 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు బీమా పంపిణీ చేశామని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు.

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, సమ్మక్కసారలమ్మ జాతరలో సైతం మహిళలకు ఉచిత రవాణా కల్పించడం జరిగిందని తెలిపారు. ఉచిత రవాణా ద్వారా ప్రతి మహిళకు నెలకు దాదాపు రూ.4 వేల వరకు ఆదా అవుతుందని, ఇప్పటి వరకు దాదాపు రూ.9 వేల కోట్లను ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందన్నారు. మహిళా స్వయం ఉపాధి సంఘాలకు జీరో వడ్డీ రుణాలుగా రూ.27 వేల కోట్లు మంజూరు చేసి ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని. వారిని అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీలో మహిళలకు 1000 అద్దె బస్సులను కేటాయించామని వాటికి యజమానులు మహిళా లేనని స్పష్టం చేశారు. ఆదాని అంబానీలకు దీటుగా మహిళలకు సోలార్ పవర్ ప్లాంట్ నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. వారికి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే బాధ్యతలు అప్పగించామని చెప్పారు. జగిత్యాలలో రోడ్డు విస్తరణ, యంగ్ ఇండియా స్కూల్ కొరకు స్థలాల్ని కేటాయిస్తామని, వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.150 కోట్లు కేటాయించామని, ఆ అభివృద్ధి పనులు నడుస్తున్నాయని చెప్పారు. ధర్మపురి, కొండగట్టు ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, అటవీ ప్రాంతాలను ఎకో టూరిజంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని బాసర నుండి భద్రాచలం వరకు దేవాలయాలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఆయా ప్రాంతాలను టూరిజం డెవలప్మెంట్ కింద తీసుకుని అభివృద్ధి చేస్తామని. పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కరీంనగర్ డంప్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని, కరీంనగర్ వరంగల్ జిల్లాలను జంట నగరాలుగా తీర్చిదిద్దేలా రింగ్ రోడ్డు ఏర్పాటు చేసి ఆ జిల్లాల మధ్యలో డంప్ యార్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో చివరగా 2676 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.110 కోట్ల 10 లక్షల 12 వేల రూపాయల చెక్కులను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఓటి కెనాల్స్ ఏర్పాటు జరిగిందని, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు భూసేకరణకు మిగిలిన నిధులను కూడా త్వరలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని కోరారు. తద్వారా కొండగట్టు ఆలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. నారాయణపూర్ రిజర్వాయర్ పనులను ప్రభుత్వం సత్వరమే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా చొప్పదండి నియోజకవర్గంలో సాగునీటి బాధ తీరుతుందని, చొప్పదండి సస్యశ్యామలంగా మారుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఈ విషయంలో సానుకూలంగా స్పందించాలని కోరారు. అదేవిధంగా చొప్పదండి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. చొప్పదండి నియోజకవర్గానికి ఏటిసి డిగ్రీ కాలేజ్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ధర్మపురి కొండగట్టు ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని పేర్కొన్నారు ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమానికి యంగ్ ఇండియా మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సాగునీరు, విద్య, వైద్య రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమ లక్ష్యంగా ప్రజాపాలన ప్రభుత్వం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత సన్నబియ్యం వంటి పథకాలు అమలవుతున్నాయని తెలిపారు . టిఎస్పీఎస్సీ ద్వారా దాదాపు 70 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు . ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారని పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని . కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని, రైతులు, నేత కార్మికుల సంక్షేమానికి వేల కోట్ల రూపాయలు కేటాయించారని చెప్పారు. పెండింగ్ అభివృద్ధి పనులను ప్రాధాన్యతనుబట్టి పూర్తి చేస్తామని తెలిపారు. కరీంనగర్ అభివృద్ధికి నిరంతరం పాటు పడతామని ప్రణాళిక ప్రకారం పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేస్తామన్నారు. కరీంనగర్ జిల్లా అంటే ముఖ్యమంత్రికి ఎనలేని అభిమానమని పేర్కొన్నారు. రైతు బీమా రైతు భరోసా రైతు రుణమాఫీ చేసి ప్రభుత్వం రికార్డు సృష్టించిందన్నారు. రైతుల సంక్షేమ లక్ష్యంగా ప్రజాపాలన ప్రభుత్వం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

**ఫిబ్రవరి 5 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి**





ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందిస్తున్నారని ప్రచారంలో వివరించారు. గత దీ=హా ప్రభుత్వం వల్లే మెదక్ అభివృద్ధి కుంటుపడిందని ఆరోపంచారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 200 కోట్ల రూపాయలు మెదక్ అభివృద్ధికి కేటాయించమని తెలిపారు. మెదక్ పట్టణ సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ చైర్మెన్ చంద్రపాల్, మ్యడం బాలకృష్ణ,పట్టణ అధ్యక్షులు గంగాధర్, మున్సిపాలిటీ కౌన్సిలర్స్పత్ర అభ్యర్థులు, హరిత నర్సింగరావు, ఆరిఫ్ అంజద్, జయశ్రీ,నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్యోతిరావుపూలే విగ్రహానికి విరాళం అందజేత

**జవహర్ నగర్,మీ వార్త ఫిబ్రవరి 5:**



జ్యోతిరావుపూలే విగ్రహా ఏర్పాటుకు విరాళాన్ని అందజేస్తున్న శైలేష్ యాదవ్

మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహా ఏర్పాటుకు సామాజికవేత్త శైలేష్ యాదవ్ విరాళం అందజేశారు. ఈ మేరకు జవహర్ నగర్ బీసీ ఐక్యవేదిక కమిటీకి గురువారం రూ. 3లక్షల నగదును శైలేష్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా శైలేష్ యాదవ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జ్యోతిరావుపూలే చేసిన కృషి మరువలేనిదని అన్నారు. జవహర్ నగర్ లో జ్యోతిరావుపూలే ఏర్పాటుకు భాగస్వాముని అయినందుకు ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ వేణు. బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు మారోజు సోమాచారి తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు స్థలాలు కబ్జాచేస్తే... కటకటాలపాలే

- ప్రభుత్వ భూమిని కాపాడిన... రెవెన్యూ అధికారులు
- కాప్రా తహసీల్దార్ బైరెడ్డి రాజేశ్

**జవహర్ నగర్,మీ వార్త ఫిబ్రవరి 5:**



అన్యాక్రాంతమవుతున్న సర్కారు స్థలానికి ఫెన్సింగ్ వేసిన రెవెన్యూ అధికారులు

సర్కారు స్థలాలు కబ్జాచేయాలని చూస్తే కటకటాలపాలే అవుతారని, అమాయకపేదలకు ప్రభుత్వ భూములు ప్లాట్లుగా చేసి అమ్ముతూ సొమ్ముచేసుకుంటున్న కబ్జాదారులపై ప్రత్యేక నజర్ పెట్టామని కాప్రా తహసీల్దార్ బైరెడ్డి రాజేశ్ హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధి జవహర్ నగర్ లోని సర్వే నెం. 696లో సుమారు 20గుంటల భూమి అన్యాక్రాంతం అవుతుందని తెలుసుకుని... కాప్రా తహసీల్దార్ రాజేశ్ ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సమక్షంలో ఫెన్సింగ్ వేసి కాపాడారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల రక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, కోట్ల రూపాయాల విలువైన భూమిని కాపాడి కంచె ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి

- 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి
- ఆశా వర్కర్లకు రూ.26 వేల వేతనం, రూ.10 వేల పెన్షన్ ఇవ్వాలి

**కాప్రా మీ వార్త,ఫిబ్రవరి:5**



తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని యూనియన్ నాయకులు లత పిలుపునిచ్చారు. గురువారం మల్లాపూర్ యు.పి.హెచ్.సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లతో కలిసి ఆరోగ్య కేంద్ర డాక్టర్కు తమ డిమాండ్లతో కూడిన మెమొరండంను సమర్పించారు.

ఈ సందర్భంగా యూనియన్ నాయకులు లత, సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఉన్నికృష్ణ లు మాట్లాడుతూడ ఆశా వర్కర్లపై పెరుగుతున్న పనిభారం, తగిన వేతనం లేకపోవడం, ఉద్యోగ భద్రత లేకుండా పనిచేయాల్సిన పరిస్థితులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. ప్రజారోగ్య వ్యవస్థలో కీలకంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు కనీస హక్కులు కూడా కల్పించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఆశా వర్కర్లకు నెలకు కనీస వేతనం రూ.26,000, పెన్షన్ రూ.10,000 మంజూరు చేయాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ను వెంటనే రద్దు చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ సమ్మె అవసరమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మల్లాపూర్ యు.పి.హెచ్.సి ఆశా వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# పశుపోషణతో రైతులకు అదనపు అదాయం

- పశు వైద్యాధికారి డా.శ్రీలక్ష్మీ

**ఖానాపురం ఫిబ్రవరి5 (వార్త ప్రతినిధి ) :**

పంటల సాగుతో పాటు పశుపోషణతో రైతులకు అదనపు అదాయం లభిస్తుందని జిల్లా పశు వైద్యాధికారుల సంఘం జిల్లా అధ్యక్షురాలు ,ఖానాపురం పశు వైద్యాధికారి డా.శ్రీలక్ష్మీ అన్నారు. ఖానాపురం మండలం ధర్మరావుపేటలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ , పశుసంవర్ధక శాఖ అద్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిభిరం నిర్వహించారు. ఈసందర్భంఅగాపశు వైద్యాధికారి డా. శ్రీలక్ష్మీ మాట్లాడుతూ పుట్టిన ప్రతి దూడకు గంటలోపు జున్ను పాలు తాగించాలన్నారు. దాంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. దూడ పుట్టిన 24 గంటల లోపల టీటీ ఇంజక్షన్ వేయించుకోవడం వలన ధనుర్వాతం రాకుండా నివారించవచ్చునని తెలిపారు. ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చగడ్డి వేసుకోవాలని సూచించారు. ఆవులలో ఎదకాలం 24 గంటలు ఉంటుంది మరియు గేదెలలో ఎదకాలం 36 గంటలు ఉంటుందన్నారు. రైతులు ఆవులు ఉదయం ఎదకు వస్తే సాయంత్రం కృత్రిమ గర్భధారణ చేయించాలి అలాగే గేదెలు ఉదయం ఎదకు వచ్చిన సందర్భంలో మరుసటి రోజు ఉదయం కృత్రిమ గర్భధారణ చేయించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాద్రాజు వెంకన్న , గోపాలమిత్ర సూపర్వైజర్ యండి జహంగీర్,




గోపాల మిత్రులు సిహెచ్ .లక్ష్మి నారాయణ ,కె. నరసింహ చారి ,ఎండీ.మాజిద్ , సాగర్ గ్రామ రైతు సోదరులు పాల్గోన్నారు.

## వరంగల్ నరేంద్రనగర్‌లోని పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించారు.

మన మీ వార్త05 ఫిబ్రవరి: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు, అలాగే సాయంత్రం విద్యార్థులకు అందిస్తున్న స్నాక్స్‌ను కలెక్టర్ పరిశీలించారు.
పాఠశాల సందర్శన సందర్భంగా జిల్లా కలెక్టర్ పదో తరగతి విద్యార్థుల హిందీ, ఇంగ్లీషు, గణితం తదితర సబ్జెక్టుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని, లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిరంతరం శ్రమించాలని సూచించారు.
ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యేలా బోధిస్తూ వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా సబ్జెక్టు లలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధతో బోధన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాయంత్రం అందిస్తున్న స్నాక్స్ నాణ్యత, పంపిణీ విధానాన్ని పరిశీలించి, పోషకాహార ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, స్టాటిస్టికల్ ఆఫీసర్ వేణుగోపాల్, పాఠశాల ప్రాధానోపాధ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి కోడిప్యాక అన్నపూర్ణ నారాయణ ఇంటింటి ప్రచారం.

- అభిమానం ఉత్సాహంతో ఆదరిస్తున్న ఓటర్లు
- ప్రభుత్వ పెద్దలు మంత్రుల సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తా
- ప్రభుత్వ పథకాలు మంజూరు మంజూరు చేయిస్తా అవకాశం ఇవ్వండి
- 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కోడిప్యాక అన్నపూర్ణ నారాయణ గుప్తా.





తూప్రాన్, ఫిబ్రవరి 5 (మన మీ వార్తా న్యూస్) :

మెదక్ జిల్ల తూప్రాన్ మున్సిపల్ లోని 15వ వార్డులో ఇంటింటి ప్రచారం కోడిప్యాక అన్నపూర్ణ నారాయణ కాంగ్రెస్ అభ్యర్థి నాయకులతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఒక్కరు ఉత్సాహంతో చేతి గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారు. మహిళల ఆదరణ పొందుతున్న కాంగ్రెస్ అభ్యర్థి అన్నపూర్ణ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించండి: నగర మేయర్ గుండు సుధారాణి.

మన మీ వార్త 05 ఫిబ్రవరి: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

శానిటేషన్ అధికారులతో ట్రేడ్ వసూళ్ల పై సమీక్ష....

66 డివిజన్ ల వ్యాప్తం గా ఫాగింగ్, స్ప్రేయింగ్ జరగాలని ఆదేశం.



ట్రేడ్ వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించి వసూళ్లు చేపట్టాల్సిన అవసరం ఉందని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి శానిటేషన్ అధికారులను ఆదేశించారు.
గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ట్రేడ్ వసూళ్ల తీరు, పురోగతి పై శానిటేషన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.
ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ సానిటరీ ఇన్స్పెక్టర్ లు ట్రేడ్ వసూళ్లను పెంచాలని ఆయా డివిజన్ లలో వసూళ్లు చేయాల్సిన ట్రేడ్ వసూళ్ల కు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకొని అందుకు అనుగుణం గా ఒక మాసం లోనే వసూళ్లు చేసేలా చూడాలని,సానిటరీ ఇన్స్పెక్టర్ లు వారి పరిధి లోని జవాన్ లతో మానిటరింగ్ చేసుకుంటూ రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని డ్రైన్ లను క్లీన్ లను చేసుకొనే విధం గా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకొని పక్కా గా జరిగేలా చూడాలని ఈ కార్యక్రమాలకు కొనసాగిస్తూ యధావిధిగా నిరంతరం జరిగే శానిటేషన్ ప్రక్రియ కొనసాగేలా చూడాలని గ్యాంగ్ వర్క్ లు నిర్వహించే క్రమం లో ఎన్ని గృహాలు ఉన్నాయో వాటికి అనుగుణం గా చేపట్టాలని అన్నారు.
అర్బన్ మలేరియా విభాగానికి సంబంధించి ప్రతి డివిజన్ లలో వారి కార్యకలాపాలకు సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి ఖచ్చితం గా డివిజన్ లలో ఫాగింగ్, స్ప్రేయింగ్ తో పాటు ఇంటింటి సర్వే చేపట్టాలని ఇందుకోసం వినియోగించే పరికరాలు/ పనిముట్ల పని విధానం సరిగా ఉందో లేదో నిర్ధారించుకుంటు అన్ని రకాల ఫాగింగ్ జరపాలని ఇందుకోసం నిర్దిష్ట ప్రణాళిక తయారు చేసుకొని అమలు చేయాలని ఈ సందర్భం గా మేయర్ అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ గోల్కొండ శ్రీనివాస్ నరేందర్ సూపరిండెంట్ దేవేందర్ తో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ లు హెల్త్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలే ప్రాధాన్యం
# నర్సాపూర్ అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం ఆవుల రాజిరెడ్డి

ఫిబ్రవరి 5 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి





దనర్సాపూర్ పట్టణంలోని 10, 11 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు క్రాంతి కుమార్, వినీత్ కు మద్దతుగా నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ,"నర్సాపూర్ పట్టణాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేసి, ప్రజలకు గౌరవప్రదమైన జీవన ప్రమాణాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ ఏకైక లక్ష్యం. ప్రజలను మభ్యపెట్టే అసత్య హామీలు కాదుడ అమలు చేయగలిగే, ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొచ్చే అభివృద్ధి కార్యక్రమాలతోనే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుంది" అని స్పష్టం చేశారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ, నాణ్యమైన అంతర్గత రహదారులు, పరిశుభ్రమైన పారిశు ధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పూర్తి కట్టుబాటుతో పనిచేస్తుందని తెలిపారు.
కొత్తగా ప్రకటించిన ముఖ్య అంశాలు:
పేద, మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పట్టణ వ్యాపారులు, చిరు వ్యాపారుల అభివృద్ధికి సహాయక చర్యలు మహిళల భద్రత, స్వయం ఉపాధి అవకాశాల పెంపు యువతకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాల కల్పన పట్టణ అభివృద్ధిలో పారదర్శక పాలన, అవినీతికి తావులేని పరిపాలన పర్యావరణ పరిరక్షణతో కూడిన పట్టణ అభివృద్ధి (హరిత కార్యక్రమాలు)
ప్రజల సమస్యలే తమ పాలనకు పునాది అని, ప్రజల విశ్వాసమే తమ అసలైన బలమని ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి, నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి కొత్త ఊపిరి, కొత్త దిశ అందించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు
ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా, విజయవంతంగా నిర్వహించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలే ఆ పార్టీని బొందపెడతాయి..

- మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు పక్కా..
- పరకాల పట్టణాన్ని మున్సిపాలిటీగా మార్చింది మేమే.. అభివృద్ధి చేసింది మేమే.. ముందుకు తీసుకెళ్లేది కూడా మేమే..
- బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం ఇంటింటి ప్రచారం,స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ నిర్వహించిన..

ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి.





పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో, పరకాల పట్టణంలోని 6,7,8,9,10,11,2021, వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా లిఇంటింటి ప్రచారలో,కార్నర్ మీటింగ్స్ పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లిఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మున్సిపాలిటీ కో ఆర్డినేటర్,మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి.
ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, మోసపూరిత హామీలను ప్రజలకు వివరించి, బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమంటూ చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తోంది. ఆ పార్టీ అబద్ధపు హామీలే కాంగ్రెస్‌ను రాజకీయంగా బొందపెడతాయి. పరకాల పట్టణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. పరకాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత పూర్తిగా బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు.
గడిచిన రెండేళ్లుగా స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే పరకాల పట్టణానికి పట్టిన శనిలా మారారని, ఇప్పటి వరకు తట్టెడు మట్టి కూడా పోయని దుస్థితి నెలకొందని విమర్శించారు. మా హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఇప్పుడు రంగులు వేసుకుని, తామే చేశామని కాంగ్రెస్ నేతలు గప్పాలు కొడుతున్నారని మండిపడ్డారు.
బిఆర్ఎస్ హయాంలో వేసిన శిలాఫలకాలను ధ్వంసం చేసి, కొత్తవి పెట్టుకోవడం కాంగ్రెస్ నేతల దుర్మార్గ రాజకీయానికి నిదర్శనమన్నారు.
పరకాల పట్టణానికి కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, పారిశు ధ్యంపై దృష్టి పెట్టే సమయం కూడా స్థానిక ఎమ్మెల్యేకు లేదని తీవ్ర విమర్శలు చేశారు.
ఈ చాతకాని, దద్దమ్మ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే ప్రజలంతా ఐక్యంగా నిలబడి పరకాల గడ్డపై గులాబీ జెండాను ఎగురవేయాలని, బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.
రెండేళ్ల కాంగ్రెస్ దగా పాలనలో రాష్ట్ర ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
రాష్ట్రంలో ప్రజాపాలన కాదు.. పర్సంటేజీల పాలన కొనసాగుతోందని ధ్వజమెత్తారు.
200 యూనిట్ల ఉచిత విద్యుత్ లేదు, రూ.500 గ్యాస్ సిలిండర్ లేదు, రైతు రుణమాఫీ రామ్ రామ్, ఇందిరమ్మ ఇండ్లలో గోల్మాల్, మహిళలకు రూ.2500 లేదు, వికలాంగులకు రూ.6000 లేదు, విద్యార్థినిలకు స్కూటీలు లేవు.. ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు కాలేదని అన్నారు.
కాంగ్రెస్ మాటలు విని మళ్లీ మోసపోవడానికి ప్రజలు సిద్ధంగా లేరని స్పష్టం చేశారు.
కాంగ్రెస్‌ను ఎప్పుడెప్పుడు గద్దె దించాలా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని, మళ్లీ కేసీఆర్ గారే ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.
మున్సిపాలిటీ ఎన్నికల్లో బోగస్ కాంగ్రెస్‌కు ప్రజల చేతుల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు,నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆశల దీపం - భారీ మెజార్టీ లక్ష్యంగా సుధమల్ల హరికృష్ణ

- సాయి కుంట నుంచి గోదావరి వాడ వరకు - ప్రజలకు అండగా నిలిచే నాయకుడు
- అభివృద్ధే లక్ష్యం సమస్యలపై పోరాటమే ఊపిరి !

ఇండ్ల పట్టాలు, కమ్యూనిటీ హాల్స్ హామీతో ప్రజల్లో హరికృష్ణ విశ్వాసం

నస్పూర్, ఫిబ్రవరి 5 ( మన మీ వార్త జిల్లా ప్రతినిధి )



విస్తృతస్థాయి ప్రచారంలో దూసుకెళ్తున్న సుధమల్ల హరికృష్ణ

మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ లో గల ప్రాంతంలోని కాలనీలు సత్యనారాయణ కాలనీ, హరిహర కాలనీ, శ్రీపాద కాలనీ, వినూత్న కాలనీ, కాకతీయ కాలనీ, కైలాసగిరి కాలనీ, గోదావరి వాడ, సంతోష్ నగర్‌లలో నివసిస్తున్న పేద, మధ్యతరగతి ప్రజలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుధమల్ల హరికృష్ణ స్పష్టం చేశారు.
గతంలో ఐదో వార్డు నుంచి గెలిచి అభివృద్ధి పనులకు బీజం వేసిన ఘనత హరికృష్ణదేనని స్థానికులు గుర్తు చేస్తున్నారు. మాటలతో కాదుడ చేతలతో పనిచేసే నాయకుడిగా ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారు. మహిళా సోదరిమణుల కోసం బతుకమ్మ ఘాట్ల ఏర్పాటు, తిరుమలగిరి కాలనీలో ఓపెన్ జిమ్, సాయి కుంటలో బస్తీ దావకాన ఆటస్థలం భూమి పూజ చేసి నిర్మాణం చేపడుతునప్పటికీ, ఐదో వార్డులో వెంకటేశ్వర ఆలయ నిర్మాణానికి సహకారం అందించారు.
అంతే కాకుండా.... శ్రీశ్రీ నగర్ తోళ్లవాగు సమీపంలో తన సొంత ఖర్చులతో పోచమ్మ గుడి నిర్మాణం చేసి భక్తుల మనసులు గెలుచుకున్నారు. ఇది హరికృష్ణ సేవాభావానికి అద్దంపడుతోంది. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు,మాజీ డీసీసీ అధ్యక్షురాలు సురేఖ ఆశీర్వాదంతో ప్రజల ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సుధమల్ల హరికృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.
ప్రజలు ఆశీర్వదిస్తే సాయి కుంటలో కమ్యూనిటీ హాలుకు భూమి పట్టాలు, పేదలకు ఇండ్ల పట్టాలు, తోళ్లవాగు పరిసర కాలనీలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం, ఇండ్ల పట్టాల సాధన తన బాధ్యతేనని ధీమాగా ప్రకటించారు.
11వ డివిజన్ ప్రజలకు ఇకపై త్రాగునీటి సమస్య,డ్రైనేజీ,రోడ్లు,వీధి దీపాలు, ఇందిరమ్మ ఇండ్లు లాంటి ఏ సమస్య ఉన్నా ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో ముందుండి పోరాడతానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

## 3వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి

పంచగిరి సృజన సుమంత్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే

పరకాల ప్రతినిధి మన మీ వార్త



పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పరకాల పట్టణంలోని 3వ వార్డులో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ అభ్యర్థి పంచగిరి సృజన సుమంత్ ను కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.పరకాల పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.బిఆర్ఎస్ పాలనలో పరకాల పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాయమాటలు నమ్మి
# మాల్లోసారి మోసపోవద్దు.. గోసపడొద్దు..





పరకాల ప్రతినిధి మీ మన వార్త

పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఇంటింటి ప్రచారంలో పాల్గొని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ,విశ్రాంత ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ,పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ,మున్సిపాలిటీ ఎన్నికల కో ఆర్డినేటర్,మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి కోరారు.అనంతరం అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటుచేసిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో వారు మాట్లాడుతూ..గత ఎన్నికల్లో సాధ్యంకాని హామీలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు.ఓట్లకోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలు ఎక్కడ అని నిలదీయాలన్నారు.ప్రజలారా ఆలోచించండి కాంగ్రెసోళ్ల మాయమాటలు నమ్మి మల్లోసారి మోసపోయి గోసపడొద్దు.బిఆర్ఎస్ పాలనలో ఎట్లుండే..ఇప్పుడెట్లున్నది ఆలోచించండి.పరకాల పట్టణ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే ఒక్కపైస పనిచేయలేదు.బిఆర్ఎస్ హయాంలో చేసిన పనులకు రంగులేసి మేమే చేసినామని గప్పాలు గొడుతున్నారు.వాళ్లేని మోసపూరిత మాటలు చెప్పిన ప్రజలు నమ్మే స్థితిలో లేరు..ప్రజలు బిఆర్ఎస్ వైపే ఉన్నారు.ఎప్పుడెప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దింపుతామని ప్రజలు వేచి చూస్తున్నారన్నారు.ప్రజల ఆశీస్సులతో పరకాల గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో 4,5,16,17,18,19 వార్డుల బిఆర్ఎస్ అభ్యర్థుల,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక భద్రతతో చెలగాటం
# మైన్స్ కమిటీ సమావేశం బహిష్కరణ

- సమస్యలు పట్టించుకోకపోతే ఉద్ధృత పోరాటాలు తప్పవు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 5 ( మన మీ వార్త జిల్లా ప్రతినిధి )

శ్రీరాంపూర్ ఓసిపిలో గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సమావేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక కీలక సమస్యలను స్పష్టంగా ప్రస్తావించినప్పటికీ, యాజమాన్యం మాత్రం వాటికి పరిష్కారం చూపడంలో పూర్తిగా విఫలమవుతోంది. కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా మొండి వైఖరితో వ్యవహరిస్తూ యాజమాన్యం నిర్లక్ష్యానికి పరాకాష్టగా మారింది. సరైన సమయంలో కార్మికులకు అందించాల్సిన లెదర్ షూస్, వాటర్ బాటిల్స్, సిఎంపీఫ్ చిట్టీలు, యంత్ర పరికరాల స్పేర్స్‌తో పాటు ఇతర కీలక సేఫ్టీ పరికరాలను సరఫరా చేయకపోవడం వల్ల కార్మికులు తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నిర్లక్ష్యం కార్మికుల భద్రతకు తీవ్ర ప్రమాదంగా మారి, ప్రమాదాల ముప్పును పెంచుతోందని సంఘ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా, అధికారుల మధ్య సరైన సమన్వయం లేకపోవడంతో ఉత్పత్తి, ఉత్పాదకతపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోంది. యాజమాన్యం తాము తప్పనిసరిగా పాటించాల్సిన కోడ్ ఆఫ్ డిసిప్లిన్‌ను పక్కనపెట్టి, కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు.

కార్మికుల సమస్యలపై ప్రశ్నిస్తే, “మాకు ఎమ్మెల్యేలు, ఎంపీల నుంచి ఫోన్లు వస్తున్నాయి” అంటూ వారి పేర్లు వాడుతూ సమస్యలను పరిష్కరించకుండా తప్పించుకుంటున్నారని సంఘం తీవ్రంగా మండిపడింది. ప్రజాప్రతినిధుల పేర్లను ఆసరాగా చేసుకుని కార్మికుల హక్కులను తుంగలో తొక్కడం అన్యాయమని స్పష్టం చేసింది. ఈ పరిస్థితులకు నిరసనగా, యాజమాన్య మొండితనానికి వ్యతిరేకంగా ఈరోజు నిర్వహించిన మైన్స్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించినట్లు గుర్తింపు సంఘం ప్రకటించింది.

ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కార్మిక సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే, భవిష్యత్తులో ఇంకా కఠినమైన, ఉద్ధృతమైన పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తూ, ఇందుకు యాజమాన్యమే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుందని కార్మిక సంఘం స్పష్టం చేసింది.

# 31వ వార్డు అభివృద్ధి సాగర్ రెడ్డి తోనే సాధ్యం

మీ వార్త ఫిబ్రవరి 5 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట పట్టణం 31వ వార్డు అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ అభ్యర్థి సాగర్ రెడ్డితోనే సాధ్యమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదంతో ఒక అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.సూర్యాపేట పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసిన ఘనత పూర్తిగా బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని సాగర్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి నాయకత్వంలో పట్టణం అన్ని రంగాల్లో ముందుకు సాగిందని తెలిపారు. అదే స్ఫూర్తితో 31వ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని స్పష్టం చేశారు.

31వ వార్డులో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల మెరుగుదలకు తన తొలి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. అలాగే పేద,




బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు న్యాయం చేయడమే తన లక్ష్యమని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు భద్రత కల్పించడంలో ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.

తాను మాటల రాజకీయాలకు దూరమని, పని చేసి చూపించే నాయకుడినని సాగర్ రెడ్డి అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. 31వ వార్డు ప్రజలు తనకు ఆశీర్వాదం అందిస్తే, అభివృద్ధిలో ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని వెల్లడించారు.

ఈ సందర్భంగా 31వ వార్డు ప్రజలు అభివృద్ధిని కోరుకుంటే బలమైన నాయకత్వం కలిగిన బిఆర్ఎస్‌ను గెలిపించాలని, తమ ఓటుతో సాగర్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మద్దెల వీరస్వామి, అనంతుల ప్రకాష్, రాపర్తి వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 14వ వార్డు అభివృద్ధి గాలి సాయి,తోనే సాధ్యం

మీ వార్త ఫిబ్రవరి 5 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట పట్టణం 14వ వార్డు అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ అభ్యర్థి గాలి సాయి,తోనే సాధ్యమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదంతో ఒక అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.సూర్యాపేట పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసిన ఘనత పూర్తిగా బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని గాలి సాయి , పేర్కొన్నారు. ముఖ్యంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి నాయకత్వంలో పట్టణం అన్ని రంగాల్లో ముందుకు సాగిందని తెలిపారు. అదే స్ఫూర్తితో 14 వ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని స్పష్టం చేశారు.

14 వ వార్డులో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల మెరుగుదలకు తన తొలి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. అలాగే పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు న్యాయం చేయడమే తన లక్ష్యమని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు భద్రత కల్పించడంలో ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.

తాను మాటల రాజకీయాలకు దూరమని, పని చేసి చూపించే నాయకుడినని గాలి సాయి, అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. 14 వ వార్డు ప్రజలు తనకు ఆశీర్వాదం అందిస్తే, అభివృద్ధిలో ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని



అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిరణ్ , గాలి వెంకన్న ,సుధీర్ ,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గెలుపు - ఓటమితో సంబంధం లేదు.. ప్రజల కోసం నిలబడతా

- బ్రహ్మరథం పట్టిన 11వ వార్డు ప్రజలు సిద్దు హామీలతో దూకుడు ప్రచారం
- గాజు గ్లాసు గుర్తుతో మార్పు కోరుతున్న ప్రజలు

చెన్నూర్,ఫిబ్రవరి 5 ( మన మీ వార్త జిల్లా ప్రతినిధి )

మంచిర్యాల జిల్లా చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు జనసేన అభ్యర్థి సిద్దూకు వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. జనసేన జెండాలు, నినాదాలతో వార్డు మొత్తం హోరెత్తింది. సిద్దూ తన జనసైనికులతో కలిసి ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. వార్డు సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ప్రచారం సందర్భంగా ప్రజలు తమ బాధలను దాచుకోకుండా సిద్దూకు చెప్పుకొచ్చారు. మా కాలనీలో సమస్యలు కోకొల్లలుడ మంచినీటి కష్టాలు తీరడం లేదు, రోడ్లు శోచనీయ స్థితిలో ఉన్నాయి, వీధి దీపాలు లేక రాత్రిళ్లు చీకట్లే రాజ్యండ అంటూ ప్రజలు గోడు వెళ్లబోసుకున్నారు.



ఓటర్ కు అవగాహన కల్పిస్తున్న జనసేన పార్టీ అభ్యర్థి సిద్దు

అంతేకాదు, వృద్ధులకు రావాల్సిన పెన్షన్లు సమయానికి అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల మాటలను శ్రద్ధగా విన్న సిద్దూ, ప్రతి సమస్యను నోట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన గట్టి స్వరంతో స్పందిస్తూ “గెలిచినా ఓడినాడ మీ సమస్యల కోసం నేను నిలబడతాను. 11వ వార్డు ప్రజల గొంతుగా పోరాడతాను” అంటూ హామీ ఇచ్చారు.

ప్రజలతో కలిసి నడుస్తూ, సమస్యలపై రాజీ పడని వైఖరితో ముందుకెళ్తున్న సిద్దూ ప్రచారం 11వ వార్డులో రాజకీయ వేడిని మరింత పెంచింది. జనసేన గాజు గ్లాసు గుర్తుతో మార్పు ఖాయం అనే నమ్మకాన్ని ప్రజల్లో రగిలిస్తోంది.

## 3వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి

- పంచగిరి సృజన సుమంత్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి
- చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే



పరకాల ప్రతినిధి మన మీ వార్త

పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పరకాల పట్టణంలోని 3వ వార్డులో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ అభ్యర్థి పంచగిరి సృజన సుమంత్ ను కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. పరకాల పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.బిఆర్ఎస్ పాలనలో పరకాల పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తూప్రాన్ మున్సిపల్ 3వ వార్డులో బీఆరెస్ కౌన్సిలర్ అభ్యర్థి బైరం సత్యలింగం ప్రచారం





తూప్రాన్ ఫిబ్రవరి 05 మన మీ వార్త ప్రతినిధి :

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలోని 3వ వార్డులో బీఆరెస్ కౌన్సిలర్ అభ్యర్థి బైరం సత్యలింగం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తూప్రాన్ మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఓటరుకు వివరించారు.అలాగే ప్రతి ఇంటికి కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలను వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి హామీలతో గద్దెనెక్కి గతంలో ఉన్న సంక్షేమ పథకాలకు తిలోదకాలు ఇచ్చిందన్నారు.గడచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు.మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు,మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి లు బలపరిచిన వార్డు అభ్యర్థి మీ ముందుకు వచ్చానని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్, తూప్రాన్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్ రెడ్డి, అర్జున్, ప్రవీణ్, నర్సింలు, శాస నాగేంద్ర ప్రసాద్ అలాగే వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు,యువకులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఆవు మృతి

**- ట్రాన్స్ఫార్మర్ కు ఫెన్సింగ్ లేకపోవడంతో కరెంటు షాక్ తో మూగజీవి మృతి**

**- 80 వేల రూపాయలు ఆవు మృతి చెందిందని ఆవేదన చెందుతున్న బాధితుడు వల్లపు రమేష్ యాదవ్**

మేడ్చల్ జిల్లా బోడుప్పల్ ఫిబ్రవరి 5, మన మీ వార్త





జిహెచ్ఎంసి బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ నుండి చిలుక నగర్ వెళ్లే ప్రధాన రహదారిలో బయన్న గూడ లో వల్లపు రమేష్ యాదవ్, అనే వ్యక్తి యొక్క ఆవు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తగిలి కరెంట్ షాక్ తో మృతి చెందింది. ఈ సందర్భంగా బాధితుడు వల్లపు రమేష్ యాదవ్, మాట్లాడుతూ.. నిత్యం పాల వ్యాపారం చేస్తూ జీవన కొనసాగిస్తానని ప్రతిరోజు 10 లీటర్ల పాలు ఇచ్చే, సుమారు 80 వేల విలువ గల ఆవు చనిపోవడంతో తమ కుటుంబం రోడ్డున పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తు, గతంలో కూడా మేకలు, ఆవు ఇలాగే కరెంట్ షాక్ తో మృతి చెందాయని గత ఐదు సంవత్సరాలుగా పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫెన్సింగ్ వేయమని ఫిర్యాదు... చేసిన అధికారులు పట్టించుకోవడంలేదని, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ లేనందున గడ్డి చెట్లు ఉండడంతో ఎన్నో మూగజీవాలు చనిపోతున్నాయని తనకు న్యాయం చేయాలని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

## 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



మీ వార్త ఫిబ్రవరి 5 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రం...కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి భూక్య కౌసల్య ఇంటింటి ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటూ ప్రజల్లో విశేష స్పందన పొందుతున్నారు. వార్డు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానని హామీ ఇస్తూ ప్రజల మద్దతు కూడగట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా భూక్య కౌసల్య మాట్లాడుతూ, తనను వార్డు ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తే వార్డు సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా అండర్ డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, రోడ్ల మరమ్మతులు, మంచినీటి సౌకర్యాలు, వీధిలైట్ల ఏర్పాటు, రేషన్ దుకాణం ఏర్పాటు వంటి మౌలిక వసతులను ప్రాధాన్యంగా చేపడతానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారానికి చొరవ చూపుతానని తెలిపారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కస్పరాజు రమేష్, ఉగ్గం బుచ్చి రాములు, ఉగ్గం అశోక్, గుగులోతు రవి, బానోత్ దసురు, ధరావత్ సోము, నీరుడు విజయ్ పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఆదరణతో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం -గుగులోతు రమ్య సుమన్

మీ వార్త ఫిబ్రవరి 5 సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట: 13వ వార్డు ప్రజల గళంగా నిలవడానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన గుగులోతు రమ్య సుమన్ మాట్లాడుతూ, ప్రజల ఆశలుఆకాంక్షలను నెరవేర్చడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రోడ్లు, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
సాధారణ కుటుంబం నుంచి వచ్చిన తనకు ప్రజల కష్టాలు బాగా తెలుసునని, అందుకే వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. అవినీతి రాజకీయాలకు చెక్ పెట్టి, నిజాయితీ పాలన అందించాలంటే తెలంగాణ రాజ్యాధికార పార్టీకి, కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి తనను ఘన విజయం దిశగా నడిపించాలని వార్డు ప్రజలను హృదయపూర్వకంగా కోరారు.
ఈ ప్రచార కార్యక్రమంలో లింగయ్య, కోటేష్, గుంటూరు విజయ్, జాటోత్ సైదా, అనసూయ, మంగమ్మ, చాంప్ల వెంకన్న, నాగు తదితరులు పాల్గొని అభ్యర్థికి మద్దతు ప్రకటించారు.

## జనసేనతోనే 14వ వార్డు అభివృద్ధి బండపల్లి రమేష్

మీ వార్త ఫిబ్రవరి 5 సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట 14వ వార్డు అభివృద్ధే లక్ష్యంగా జనసేన పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన బండపల్లి రమేష్ మాట్లాడుతూ, జనసేన అధికారంలోకి వస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే తన ప్రధాన కర్తవ్యమని అన్నారు. ప్రజలకు అండగా నిలిచే నాయకత్వం కావాలంటే జనసేన పార్టీని ఆదరించాలని, గాజు గ్లాసు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి తనను ఘన విజయం దిశగా నడిపించాలని 14వ వార్డు ప్రజలను ఆయన వినమ్రంగా కోరారు. ఈ కార్యక్రమంలో రామగిరి శివ, సాయి అజయ్, లింగ, అనిల్, నాగార్జున, శివ,చరణ్ తేజ్ తదితరులు పాల్గొని బండపల్లి రమేష్‌కు మద్దతు ప్రకటించారు.

## 1వ వార్డులో కాంగ్రెస్ జోరుడ ప్రచారంలో దూసుకుపోతున్న బానోతు సైదులు నాయక్

మీ వార్త ఫిబ్రవరి 5 సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట: 1వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బానోతు సైదులు నాయక్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, కాంగ్రెస్ అధికారంతోనే వార్డు అభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.
ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన, పేదల హక్కుల పరిరక్షణే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ప్రజా మద్దతుతో ఘన విజయం ఖాయమని కార్యకర్తల్లో ఉత్సాహం వెల్లివిరుస్తోంది.
ఈ ప్రచార కార్యక్రమంలో కొడకండ్ల దయాకర్ రెడ్డి, గుర్రం ప్రకాష్ రెడ్డి, కొడకండ్ల ఉపేందర్ రెడ్డి, లక్ష్మయ్య, రమేష్, శివమణి, మేకర్ సురేష్, రాంబాబు, నాగరాజు తదితరులు పాల్గొని బానోతు సైదులు నాయక్‌కు సంఘీభావం తెలిపారు.

## 31 వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి కొండపల్లి దిలీప్ రెడ్డి విజయము కొరకు పని చేయాలి

**- 31 వ వార్డులో కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు**



మీ వార్త ఫిబ్రవరి 5 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

31 వ వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న కొండపల్లి దిలీప్ రెడ్డి విజయం కొరకు పని చేయాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య లు తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన 31వ వార్డు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కనుకు ప్రవీణ్(కేపి),కమటం వెంకట్ రెడ్డి, అలి, రవితేజ, నర్సీ,లింగారెడ్డి లకు పార్టీ జెండా కప్పి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండపల్లి దిలీప్ రెడ్డి విజయానికి కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జావేద్ బేగ్, కాంగ్రెస్ నాయకులు వెన్న శ్రీనివాస్ రెడ్డి, తాడూరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో మున్సిపల్ ఎన్నికల ఇంటింటి ప్రచారం

మీ వార్త ఫిబ్రవరి 5 సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట జిల్లా కేంద్రం..టీఆర్ఎస్ పార్టీ తరఫున బరిలో ఉన్న బానోతు పార్వతి జాను నాయక్ 13వార్డులో భారీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.
టీఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుడు షేక్ రఫీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారానికి కార్యకర్తలు,నాయకులు,స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.
ఈ సందర్భంగా బానోతు పార్వతి జాను నాయక్ మాట్లాడుతూడ మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఆశీర్వాదంతో13వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.గతంలోనే స్మశాన వాటికకు స్థలం కేటాయింపు,ప్రహరీ గోడల నిర్మాణంకమ్యూనిటీ హాల్స్,సీసీ రోడ్లు, మంచినీటి సమస్యల పరిష్కారం వంటి అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తు చేశారు.ఇప్పుడు తమకు అవకాశం ఇస్తే జగదీశ్ రెడ్డి సహకారంతో 13వ వార్డును సూర్యాపేట మున్సిపాలిటీలోనే ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అలాగే ఇతర పార్టీల నుంచి వస్తున్న హామీలను నమ్మవద్దని, ప్రజల మధ్యే ఉంటూ సమస్యలు తెలుసుకుని పరిష్కరించే టీఆర్ఎస్ అభ్యర్థినే గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## 33 వ వార్డు బిజెపితో పార్టీతోనే అభివృద్ధి బిజెపి అభ్యర్థి బచ్చు సౌజన్యరాం.

**వనపర్తి :** వనపర్తి పట్టణంలో ఉన్న కన్నాకాపరమేశ్వరి గుడిని కూల్చడానికి వచ్చిన నాయకులు ఏ విధంగా ఓట్లడుగుతారు.-బిజెపి అభ్యర్థి బచ్చు సౌజన్య రామ్వనపర్తి మున్సిపాలిటీ లోని 33 వార్డు వల్లబ్ నగర్ బిజెపి అభ్యర్థి బచ్చు సౌజన్య రామ్ వార్డు పర్యటన చేసి ప్రజలను బిజెపి కి ఓటు వేసి గెలిపిస్తే మీ ఇంటికి వచ్చి పని చేస్తా అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుంది అని బిజెపి అభ్యర్థి బచ్చు సౌజన్య రామ్ అన్నారు. కాంగ్రెస్ కల్లిబల్లి మాటలు విని వారి మాటలకు ఓటు వేస్తే వారి ఇంటికి వెళ్లి కాంగ్రెస్కు పని చేయాలి గతంలో కూడా ఒకసారి అనుభవం అయింది వారు కాంగ్రెస్ వారు గేటు దగ్గర కూడా రానివ్వరు. ప్రజల యొక్క కష్టసుఖాలను తెలుసుకొని వారికి అండగా ఉంటానని ఈ దేశంలో నరేంద్ర మోడీ చేసిన పథకాలను, భారత దేశ అభివృద్ధిని తెలియ పరచుకుంటూ ఇంటికి ప్రతి ఇంటికి గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. దేశం బాగుండాలంటే బిజెపికి ఓటు వేసి గెలిపించాలని రాబోయే కాలం భారతదేశం మొత్తం బిజెపి కమలం విశ్వసిస్తుందని కాంగ్రెస్ చేసిన మోసపూరిత కుట్రలను తిప్పి కొట్టాలని డబ్బు బలంతో ముందరికి కొస్తున్న అధికార దహనంతోనా ఆరు గారెంటీ అమ్ములు అవ్వకుండా ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి ఓట్లు వేసుకోవడానికి వస్తుంది కాబట్టి ప్రజలకు తెలియజేసి వారికి నమ్మొద్దని వారి మాటలు నమ్మొద్దని రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు ఒక్కమాట ఒక్కటి కూడా నిజం లేదు కాబట్టి బీజెపి వారికి అవకాశం ఇవ్వకండి బిజెపి బలపరిచిన అభ్యర్థులను కమలం పువ్వుకు ఓటేసి గెలిపించండి అని కోరడం జరిగింది. ప్రజలు కూడా ప్రతి ఒక్కరు ఆదరణతో బిజెపి తప్పకుండా ఓటు వేస్తామని మాట ఇవ్వడం జరుగుతుంది.

# పక్కా ప్లాన్ తో గులాబీ వ్యూహం




**హైదరాబాద్ :** పురపోరుతో మళ్లీ గాడిన పడి పూర్వవైభవం దిశగా సాగాలని భారత రాష్ట్ర సమితి ఆశాభావంగా వెళ్తోంది. సర్పంచ్ ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో పార్టీ గుర్తులతో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన స్థానాలు దక్కించుకోవాలని గులాబీ పార్టీ భావిస్తోంది. బాకీ కార్డుల ద్వారా కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తూనే పదేళ్ల కేసీఆర్ హయాంలో చేసిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఇందుకోసం మున్సిపాల్టీలు, కార్పొరేషన్లకు పార్టీ తరపున సమన్వయకర్తలను కూడా నియమించారు. పెద్దపెద్ద సమావేశాలు, రోడ్ షోలు లేకుండా స్థానికంగానే ప్రచారం నిర్వహించాలని బీఆర్?ఎస్ నిర్ణయించింది.వరుస ఎన్నికల్లో ఓటమితో ఇబ్బంది పడుతున్న భారత రాష్ట్ర సమితి ఇటీవలి పంచాయతీ ఎన్నికల ఫలితాలతో కాస్తా హుషారుగా కనిపిస్తోంది. సర్పంచ్ ఎన్నికల్లో నాలుగు వేలకు పైచిలుకు స్థానాలు పార్టీ మద్దతు దారులు గెలుపు పొందారని అంటున్న బీఆర్?ఎస్ అదే ఉత్సాహంతో పట్టణ ప్రాంత స్థానిక సంస్థల ఎన్నికల బరిలో దిగుతోంది. ఎన్నికలు జరుగుతున్న 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లలో మెరుగైన సంఖ్యలో స్థానాలే లక్ష్యంగా ముందుకెళ్తోంది. ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా ఉమ్మడి జిల్లాల వారీగా ప్రజాప్రతినిధులు, ఇన్చార్జులు పార్టీ జిల్లా అధ్యక్షులతో హరీశ్ రావు, కేటీఆర్?లు సమావేశమయ్యారు.ఆయా పట్టణ ప్రాంతాల్లో ఎన్నికల సన్నద్ధతను సమీక్షించి నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల్లో గెలుపు ఆవశ్యకత గురించి వారికి పూర్తిస్థాయిలో వివరించారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు పంచాయతీ ఎన్నికలే నిదర్శనంగా బీఆర్?ఎస్ అభివర్ణిస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో పరిస్థితి మరింత ఆశాజనకంగా ఉంటుందని సద్వినియోగం చేసుకుని పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని భావిస్తోంది. మున్సిపల్ ఎన్నికల వేళ చేరికలపై కూడా గులాబీ పార్టీ దృష్టి సారించింది. స్థానికంగా మంచి పేరు, రాజకీయంగా బలం ఉన్న నేతలను పార్టీలో చేర్చుకుంటున్నార లోక్?సభ ఎన్నికలకు ముందు పార్టీని వీడి బీజేపీలో చేరిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మళ్లీ సొంతగూటికి వచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి ప్రతి ఒక్క వార్డులోనూ బరిలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లోనూ అధికార పార్టీ ఒక్క వార్డును కూడా ఏకగ్రీవం చేసుకోకుండా చూడాలని అధిష్టానం స్పష్టం చేస్తోంది. అభ్యర్థిత్వాల ఎంపిక విషయంలోనూ పూర్తి జాగ్రత్తగా ఉండాలని గెలుపే ప్రాతిపదికన ఖరారు చేయాలని దిశానిర్దేశం చేస్తోంది. ఒకరి కంటే ఎక్కువ సంఖ్యలో ఆశావహులు ఉన్నచోట అవకాశం రాని వారిని బుజ్జగించి, రెబెల్స్?కు ఆస్కారం లేకుండా చూసేందుకు ప్రణాళికలు వేస్తోందిఎన్నికలు జరుగుతున్న పురపాలికల్లో ప్రత్యేకంగా సమన్వయకర్తలను పార్టీ నియమించింది. ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ వారి సమన్వయంతో జరిగేలా, క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు అధిష్టానానికి చేరవేసేలా ఈ ఏర్పాటు చేశారు. స్థానిక నేతలను సమన్వయం చేయడంతోపాటు అభ్యర్థుల ఎంపిక, నామినేషన్లు, ప్రచారం, వ్యూహం లాంటి వాటిలో సమన్వయకర్తలు కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. బాకీ కార్డుల ద్వారా మున్సిపల్ ఎన్నికల ప్రచారం కొనసాగించాలని బీఆర్?ఎస్ తీర్మానించింది. ఇందులోభాగంగా శాసనసభ ఎన్నికల వేళ కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమల్లో వైఫల్యాలు ప్రశ్నిస్తూ ఇంటింటికీ బాకీ కార్డులు పంపిణీ చేయనున్నారు. 25 నెలల కాంగ్రెస్ పాలనలో ఎవరికి ఎంత బాకీ పడ్డారో అందులో ముద్రించారుఇదే సమయంలో పదేళ్ల కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూనే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు నాయకత్వం సూచించింది. పూర్తిగా జిల్లాస్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నారు. పెద్దపెద్ద సభలు, సమావేశాలు, రోడ్ షోలు లేకుండా ప్రతి ఓటరును కలిసేలా ఇంటింటి ప్రచారం నిర్వహించేలా వ్యూహాలు రచిస్తున్నారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడం ద్వారా రానున్న శాసనసభ ఎన్నికలకు మార్గం సుగమమం చేసుకోవాలని బీఆర్?ఎస్ భావిస్తోంది. కేసీఆర్?ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలన్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలంటే ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు రాబట్టాలని లక్ష్యంగా పెట్టుకొంది.

## ఎవ్వరికీ తెలియని అద్భుతమైన ఔషధ రహస్యం



మెంతులు మన వంటింటి దినుసులలో దాగున్న అద్భుత ఔషధం. ఇవి ముఖ్యంగా మహిళల ఆరోగ్యానికి, తల్లిపాలు పెంచడానికి, ప్రసవాన్ని సులభతరం చేయడానికి ఉపకరిస్తాయి. అధిక కొలెస్ట్రాల్, మధుమేహం నియంత్రణకు, మలబద్ధకం, జ్వరం, గొంతునొప్పి నుండి ఉపశమనం పొందడానికి మెంతులు ఎంతగానో సహాయపడతాయి. రోజువారీ ఆహారంలో మెంతులను చేర్చుకోవడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మన వంటింట్లో ప్రతిరోజు వాడే దినుసులలో మెంతులు ఒకటి.. కేవలం వంటకు రుచిని ఇవ్వడమే కాదు, మెంతులు అద్భుతమైన ఔషధ గుణాలతో నిండి ఉన్నాయని చాలామందికి తెలియదు. ఆరోగ్యానికి, ముఖ్యంగా మహిళల ఆరోగ్యానికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. నిత్యం వీటిని సరైన పద్ధతిలో తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే.. ఉదయాన్నే పరగడుపున మెంతుల నీరు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని డైటీషియన్లు చెబుతున్నారు. మెంతుల నీరు.. ఫైబర్, ఐరన్, మెగ్నీషియం, ప్రోటీన్, పొటాషియం వంటి ముఖ్యమైన పోషకాలతో కూడిన శక్తివంతమైన పానీయం.

# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెకు సి.పి.ఐ.(ఎం.ఎల్ )మాస్ లైన్ సంపూర్ణ మద్దతు

- పేర్ల నాగయ్య సి.పి.ఐ. ( ఎం -ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి

ఫిబ్రవరి05( మన మీ వార్త తుంగతుర్తి ప్రతినిధి)

: తుంగతుర్తి:ఫిబ్రవరి 12వ తేదీన జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సి.పి.ఐ. (ఎం-ఎల్ )మాస్ లైన్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదని, ఆ పార్టీ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య పత్రికా ప్రకటనలో తెలియజేసినారు. ఈరోజు మండల కేంద్రంలో ఈ పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది

ఈ సందర్భంగా కామ్రేడ్ పేర్ల నాగయ్య కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ,ఫాసిస్టు నిరంకుశ పాలన నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని ఆ సమ్మెకు సి.పి.ఐ.(ఎం.ఎల్ )మాస్ లైన్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు. ఈ సమ్మె కేవలం కార్మిక సంఘాల హక్కులకు సంబంధించినది మాత్రమే కాక, దేశ ప్రజలందరూ ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల కు పరిష్కార వేదిక కావాలని అన్నారు. రైతాంగం పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించకపోగా, కొత్త విత్తన చట్టం, నూతన విద్యుత్ బిల్ సవరణ చట్టాన్ని తేవడానికి వ్యతిరేకంగా రైతులందరూ, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, వ్యవసాయ కార్మికుల పని హక్కును హరించి వేస్తున్న దానికి నిరసనగా వ్యవసాయ కార్మికులు, శాస్త్రీయ విద్య కావాలంటుంటే, విద్యను కాషాయీకరణ చేస్తున్నందుకు విద్యార్థులు, ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమైనందున నిరుద్యోగ యువకులు, మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న హత్యలు, హత్యాచారాలకు నిరసనగా మహిళలు, పౌష్టికాహారం అందించడంలో



విఫలమైనందున పిల్లలు, మనువాద బ్రాహ్మణీయ భావజాలంతో రోజురోజుకు దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా దళితులు, సహజ సిద్ధంగా అడవిపై హక్కులు పొందుతున్న గిరిజనుల హక్కులను హరించే విధంగా చట్టాలను రూపొందిస్తూ, సహజ సంపదను అంబానీ ఆదానీలకు దోచిపెడుతున్నందుకు నిరసనగా గిరిజనులు, ఏ ప్రభుత్వ రంగం ఎప్పుడు ప్రైవేటు పరం అవుతుందో తెలియక, తమ ఉద్యోగం ఉంటుందో ఊడుతుందో తెలియక అడకత్తెర లో పోకలాగా మిగిలిన ప్రభుత్వ ఉద్యోగులు, నెల నెల పెన్షన్ అందని పెన్షన్ దారులు, సమస్త రంగాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ ఈ సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేసినారు. ఈ సార్వత్రిక సమ్మెను మరొక స్వాతంత్ర్య సంగ్రామం లాగా పరిగణించి ఇంటికి ఇద్దరు ముగ్గురు చొప్పున సమ్మెలో పాల్గొని ఫాసిస్ట్ ప్రభుత్వం మెడలు వంచాలని ఆయన విజ్ఞప్తి చేసినారు.

# అఖిల భారత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి.

మన మీ వార్త 05 ఫిబ్రవరి: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ఏఐటియుసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ పిలుపు నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త జరుగుతున్న సార్వత్రికలికార్మిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ గోడపత్రికలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లోకి మార్చి చట్టాలను నిర్వీర్యం చేయడానికి వ్యతిరేకిస్తూ దేశంలోని అఖిలభారత కార్మిక సంఘాలు అన్ని కలిసి ఐక్యంగా ఈ సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఆయన తెలిపారు

వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చి వ్యవసాయ రైతులు




తీవ్రంగా దెబ్బతీసిన మోడీ ప్రభుత్వం విద్యుత్తు నూతన చట్టాలతో వినియోగదారులపై ప్రజలపై తీవ్రమైన భారాలు మోపడాని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలిపారు

దేశంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతున్న అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఆయన విమర్శించారు

దేశంలో కార్పొరేటు పెట్టుబడిదారుల దోపిడీ అధికమైందని అన్నారు

యావత్ కార్మిక వర్గము

ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని గన్నార రమేష్ పిలుపునిచ్చారు

వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సంఘీ ఏలేందర్ ఉప్పుల రవి తాళ్లపల్లి జాన్ పాల్ బొట్ల శ్రీనివాస్ జిల్లా నాయకులు ఏం శంకర్ బస్కర్ల సతీష్ మధుసూదనా చారి భవితవ్య కుమార్ సాయిలు తదితరులు పాల్గొన్నారు

# -పట్టణ ప్రగతి బీజేపీతోనే పురోగతి.జిల్లా అధ్యక్షులు గంట

మున్సిపాలిటీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం.
-నర్సంపేట మున్సిపాలిటీలో బిజెపి జోరుగా ఎన్నికల ప్రచారం.
-బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.
నర్సంపేట మున్సిపాలిటీ పలు వార్డుల్లో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం.

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలోఈ భాగంగా నర్సంపేట మున్సిపల్ పరిధిలోని 2, 19, 20, 21, 22, 23, 24వ వార్డుల్లో స్థానిక కార్యకర్తలు, నాయకులతో కలిసి గడపగడపకు వెళ్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు మైస శోభన్, సూత్రపు సరిత, పుష్ప, బాల్నే శైలజ జగన్ మరియు కోమండ్ల సప్తగిరి, గూడూరు సందీప్ గార్లను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించిన వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్.



బీజేపీ అభ్యర్థుల మద్దతుగా కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలతో మున్సిపాలిటీ పరిధిలోని ఇంటింటికి విస్తృతంగా ప్రచారం చేసి ఓటర్లను వారి యొక్క అమూల్యమైన ఓటు బిజెపి అభ్యర్థులకు వేసి గెలిపించగలరని జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రబారి శ్రీమతి రావు పద్మ, బిజెపి రాష్ట్ర నాయకులు కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ జిల్లా మండల నాయకులు మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధండమూడి ఎన్క్లేవ్ కాలనీ దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల దైవసేవలో పాల్గొన్న ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



మీ వార్త / కుత్బుల్లాపూర్ జోన్ :



జీడిమెట్ల ధండమూడి ఎన్క్లేవ్ కాలనీలోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన 4వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగిన అభరణాలు, పట్టువస్త్రాల ఊరేగింపు కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.ఎల్. ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుకోవడంలో ఆధ్యాత్మిక కార్యక్రమాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పెద్ది సురేష్, ప్రధాన కార్యదర్శి కుమార్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు పుప్పాల భాస్కర్, చీరాల రమేష్ మరియు ఇతర సభ్యులు. కాలనీ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి....

ఫిబ్రవరి05(మన మీ వార్త తుంగతుర్తి ప్రతినిధి)

ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు చేపట్టిన చర్యలో భాగంగా తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు బుధవారం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో 200 కోట్ల రూపాయలతో 20 ఎకరాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు సంబంధిత గుత్తేదారుకు భవన నిర్మాణ పనులు నాణ్యతతో ఎక్కడా రాజీ పడకుండా పనులు చేయాలని అవసరమైతే ఎక్కువమంది పని వారిని పెట్టి భవనాన్ని త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి



తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్ ఎంపీడీవో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మారథాన్ ఈవెంట్లలో పాల్గొన్న బండ అనిల్ కానిస్టేబుల్


**బండ అనిల్ ను అభినందించిన జిల్లా ఎస్పీ బి.మహేష్ గితే**

**రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండలంలోని కొత్త పేట గ్రామానికి చెందిన బండ అనిల్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. బండ అనిల్ కానిస్టేబుల్ వివిధ రాష్ట్రాలలో నిర్వహిస్తున్న మారథాన్ ఈ వెంట్లలో పాల్గొని ఎంతో మంది యువ సిబ్బందికి ఆదర్శంగా నిలిచిన బండ అనిల్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ బి మహేష్ గితే ( ఐపీఎస్ ) అభినందించారు .ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ గితే మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇటువంటి పోటీలలో ప్రావీణ్యం సంపాదించి,రాష్ట్ర, దేశ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బండ అనిల్ కానిస్టేబుల్ మాట్లాడుతూ ఈ యొక్క మారథాన్ లో పాల్గొనడానికి ప్రధాన కారణం ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని వయసుతో సంబంధం లేకుండా,జాయిన్ రన్నింగ్ వంటివి చేయాలని ఇలా చేయడం వల్ల ఆరోగ్యానికి శారీరకంగా మానసికంగా ఇంకా మేలు జరుగుతుందని, ముఖ్యంగా యూత్ డ్రగ్స్ కి దూరంగా ఉండాలి

## ప్రజలే నా బలం. వారి సమస్యల పరిష్కారమే నా బాధ్యత" - ఎమ్మెల్యే, కె.పి.వివేకానంద్.

మీ వార్త / కుత్బుల్లాపూర్ జోన్ :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ శ్రీ కె.పి. వివేకానంద్ ప్రతిరోజూ తన నివాసంలో నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను వింటూ పరిష్కారానికి





కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలు, కాలనీలు, వార్డుల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, విద్యుత్, గృహనిర్మాణం, పెన్షన్లు, ఆరోగ్యం, ఉపాధి వంటి అంశాలపై వచ్చిన వినతులను ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు వెంటనే సూచనలు ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి బాధలను అర్థం చేసుకుని, వేగంగా పరిష్కారం చూపడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. "ప్రజలే నా బలం. వారి సమస్యల పరిష్కారమే నా బాధ్యత" అని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతానని, ప్రతి ఒక్కరి సమస్యకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల నాయకులు-సభ్యులు పాల్గొన్నారు.

## మేడారం సమ్మక్క-సారక్క హుండీ లెక్కింపు ప్రక్రియను ప్రారంభించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.

మన మీ వార్త 05 ఫిబ్రవరి: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హనుమకొండ టిటిడి కల్యాణ మండపంలో మేడారం సమ్మక్కసారక్క వనదేవతల హుండీ లెక్కింపు ప్రక్రియను గౌరవ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా





మంత్రి సురేఖ గారు మాట్లాడుతూ, మేడారం జాతరకు దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు సమర్పించిన కానుకలను పూర్తిస్థాయి భద్రతా చర్యలు, పారదర్శక విధానాలతో లెక్కించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. హుండీ లెక్కింపు ప్రక్రియ మొత్తం సీసీ కెమెరాల పర్యవేక్షణలో, సంబంధిత అధికారుల సమక్షంలో నిబంధనల ప్రకారం నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు.

భక్తుల విశ్వాసానికి ఎలాంటి లోటు లేకుండా, ప్రతి రూపాయి జాగ్రత్తగా లెక్కించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వినియోగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ గారు తెలిపారు. మేడారం సమ్మక్కసారక్క వనదేవతల ఆశీస్సులతో జాతరను విజయవంతంగా నిర్వహించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- ఐ ఎఫ్ టీ యూ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివబాబు




దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న ఐ ఎఫ్ టీ యూ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివబాబు, మున్సిపల్ కార్మికులు

జవహర్ నగర్,మీ వార్త ఫిబ్రవరి 5:

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లను నిరసిస్తూ చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను కార్మికులు జయప్రదం చేయాలని ఐఎఫ్ టీయూ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ పరిధి జవహర్ నగర్ కార్యాలయంలో శివబాబు ఆధ్వర్యంలో ఈ నెల 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మె వాల్ పోస్టర్ ను మున్సిపల్ కార్మికులతో కలిసి గురువారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా శివబాబు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు అందజేయాలని, జీవో 60ను యాథావిధిగా అమలు చేసి 8గంటల పనిదినాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనురాధ, జయసుధ, రాములు, వెంకటమ్మ, రేణుక, ఎల్లేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల కుమారస్వామి జాతరలో పాల్గొన్న మంత్రి సీతక్క.

మన మీ వార్త 05ఫిబ్రవరి: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



ములుగు మండలం అంకన్నగూడెం గ్రామంలో బాలకుమారస్వామి జాతర సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారు పాల్గొని ఆలయ మరమ్మతుల పనులకు పంచాయతీ రాజ్ శాఖ ద్వారా సుమారు 5 లక్షల రూపాయలతో పనులకు శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ బాలకుమారస్వామి జాతరకు రావడం సంతోషంగా ఉందని గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నామని ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు,సన్న బియ్యం, సీసీ రోడ్లు వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని బాలకుమారస్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి సీతక్క గారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆయా ప్రాంతాల గ్రామ సర్పంచులు ఉప సర్పంచులు గ్రామస్థులు,మహిళలలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు

## బిజినెస్

### ఎయిర్ ఇండియా 'నమస్తే వరల్డ్' ఆఫర్లు




ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'నమస్తే వరల్డ్' పేరుతో తీసుకొచ్చిన ఈ ఆఫర్ల కింద విమాన టికెట్‌పై 20 శాతం తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతో దేశీయంగా ప్రారంభ విమాన టికెట్ ధర రూ.1,499గా నిర్ణయించిన సంస్థ..అంతర్జాతీయ రూట్‌లో రూ.5,033కి విక్రయించనున్నది. ఉత్తర అమెరికా, యూరప్, బ్రిటన్, ఆస్ట్రేలియా దేశాల మధ్య నడిచే విమాన సర్వీసులకు ఈ ఆఫర్ వర్తించనున్నది. గురువారం అర్ధరాత్రి లోపు బుకింగ్ చేసుకోనున్న ప్రయాణికులు ఈ నెల 11 నుంచి డిసెంబర్ 31లోగా ఎప్పుడైనా ప్రయాణించవచ్చునని తెలిపింది. బుకింగ్ చేసుకున్న తేదీని మార్చుకునే అవకాశం కూడా ప్రయాణికులకు కల్పించింది. జీతితీతినిటతిజీ.ఇనీఎ, కంపెనీ మొబైల్ యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్న వారికి మాత్రమే ఈ ఆఫర్ వర్తించనున్నది. అలాగే ఎస్బీఐ క్రెడిట్ కార్డుతో బుకింగ్ చేసుకున్నవారికి రూ.10 వేల వరకు రాయితీ లభించనున్నది.

### ఉద్యోగులకు కాగ్నిజెంట్ గుడ్‌న్యూస్




ప్రముఖ ఐటీ సేవల సంస్థ కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ తమ ఉద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పింది. 2025 సంవత్సరానికి గానూ 100శాతం బోనస్ ప్రకటించింది. రెండేళ్లకు ముందే కంపెనీ తన లక్ష్యాలను చేరినందుకు గానూ ఈ బోనస్ చెల్లింపులు చేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ మేరకు కాగ్నిజెంట్ సీఈఓ ఎస్.రవికుమార్ ఉద్యోగులకు పంపిన ఈ-మెయిల్ సందేశంలో పేర్కొన్నారు. "ఉద్యోగుల క్రమశిక్షణ, పనితీరు, కాగ్నిజెంట్‌పై మన క్లయింట్ల నిబద్ధతకు 2025లో కంపెనీ సాధించిన ఫలితాలే ప్రత్యక్ష ఉదాహరణ. ఉద్యోగుల కృషికి గుర్తింపుగా.. 100శాతం బోనస్ ప్రోగ్రామ్‌ను అమలుచేస్తాం" అని రవికుమార్ తన సందేశంలో తెలిపారు. ఆదాయ వృద్ధి, లాభాలు వంటి అంశాల ఆధారంగా ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ పనితీరు కనబరిచిన అగ్ర శ్రేణి సంస్థల జాబితాలో కాగ్నిజెంట్ చేరింది. 'విన్నర్స్ సర్కిల్'గా అభివర్ణించే ఈ జాబితాలో 2027 నాటికి చేరాలని కాగ్నిజెంట్ లక్ష్యంగా పెట్టుకోగా.. 2025లోనే కంపెనీ దాన్ని సాధించగలిగింది. 2025 మొత్తానికి కాగ్నిజెంట్ ఆదాయం 7% పెరిగి 21.10 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.90 లక్షల కోట్ల)కు చేరింది. జనవరి-డిసెంబరును ఆర్థిక సంవత్సరంగా ఈ కంపెనీ పరిగణిస్తుంటుంది. అమెరికా కేంద్రంగా కార్యకలాపాలు సాగించే ఈ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా మొత్తం 3.50 లక్షల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. వీరిలో మెజార్టీ ఉద్యోగులు భారత్‌లోనే పని చేస్తున్నారు.

# 400 బిలియన్ డాలర్ల ఆదాయంతో గూగుల్ సరికొత్త రికార్డు

ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ భారీ ఆదాయంతో సరికొత్త రికార్డు సృష్టించింది. 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కళ్ళు చెదిరే ఫలితాలను ప్రకటించింది. కంపెనీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వార్షిక ఆదాయం ఏ400 బిలియన్ల (దాదాపు 33 లక్షల కోట్లు) మార్కును అధిగమించి సరికొత్త రికార్డును నెలకొల్పింది.ఈ మేరకు గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ ఎక్స్ వేదికగా పూర్తి గణాంకాలతో ఆసక్తికరమైన పోస్టును పెట్టారు. అందులో ఈ అద్భుత విజయానికి ప్రధాన కారణం గూగుల్ ప్రవేశపెట్టిన సరికొత్త ంఎ మోడల్ 'ఉవఎతినితి 3' అని సీఈఓ సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. కంపెనీ చరిత్రలో మరే మోడల్‌కు లేనంత వేగంగా జెమిని 3ని వినియోగదారులు ఆదరిస్తున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఏఐ ప్రపంచానికి పోటీగా గూగుల్ తీసుకొచ్చిన జెమిని యాప్‌ను నెలకు 750 మిలియన్ల మంది యాక్టివ్ యూజర్లు ఉపయోగిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. దీంతో గూగుల్ క్లౌడ్ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 48% పెరిగి, ఏడాదికి ఏ70 బిలియన్ల రన్-రేట్‌కు చేరుకుంది. అలాగే యూట్యూబ్ యాడ్స్, సబ్‌స్క్రిప్షన్ల ద్వారా 2025లో ఏ60 బిలియన్లకు పైగా ఆదాయం సమకూరినట్లు తెలిపారు. గూగుల్ సెర్చ్ విభాగం ఆదాయంలో 17% వృద్ధి నమోదు చేసింది. గూగుల్ వన్, యూట్యూబ్ ప్రీమియం వంటి పెయిడ్ సబ్‌స్క్రిప్షన్ల సంఖ్య 325 మిలియన్లు దాటడటంతో భారీగా ఆదాయం సమకూరింది. డైరెక్ట్ ంఖఎ వినియోగం ద్వారా నిమిషానికి




10 బిలియన్లకు పైగా టోకెన్లను జెమిని ప్రాసెస్ చేస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గూగుల్ కళ్ళు చెదిరే ఫలితాలను సాధించడంతో పాటు భారీగా ఆదాయాన్ని సమకూర్చుకుంది. దీంతో 2026 ఆర్థిక సంవత్సరంపై సుందర్ పిచాయ్ ధీమా వ్యక్తం చేశారు. "మా పూర్తి స్థాయి ంఎ స్టాక్ మా పురోగతికి ఇంధనంగా పనిచేస్తోంది. 2026లోకి మేము మరింత ఉత్సాహంగా, బలమైన స్థితిలో అడుగుపెడుతున్నాము. రాబోయే రోజుల్లో మరిన్ని అద్భుతాలు చూడబోతున్నారు" అని సుందర్ పిచాయ్ తన ప్రకటనలో తెలిపారు. దీంతో కేవలం సెర్చ్ ఇంజిన్‌గానే కాకుండా, ంఎ, క్లౌడ్ రంగాల్లో కూడా గూగుల్ తిరుగులేని శక్తిగా ఎదుగుతోందని ఈ గణాంకాలు నిరూపిస్తున్నాయి.

# భారత్ ఎక్కడి నుంచైనా చమురు కొనుగోలు చేయవచ్చు

భారత్, అమెరికా మధ్య నిర్ణయాత్మకమైన ట్రేడ్ డీల్ జరగడం కీలక పరిణామం గా మారిన విషయం తెలిసిందే. ఇరు దేశాల మధ్య కుదిరిన ఈ ఒప్పందంతో భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికా సుంకాలను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించింది. అయితే ఒప్పందం నేపథ్యంలో భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే అంశంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. భారతదేశం తన చమురు అవసరాల కోసం ఏ దేశం నుంచి అయినా ముడి చమురు కొనుగోలు చేసే స్వేచ్ఛను కలిగి ఉందని రష్యా స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ఈ మేరకు స్పందించారు. రష్యాతో చమురు కొనుగోళ్లను నిలిపివేసి, అమెరికా, వెనిజులా నుంచి చమురును కొనుగోలు చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ అంగీకరించారని, తద్వారా భారత్‌పై సుంకాలను తగ్గిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ ఒప్పందం వల్ల ఉక్రెయిన్ యుద్ధం ముగియడానికి సహాయపడుతుందని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ, "భారత్ తన చమురు సరఫరాదారులను వైవిధ్య పరచుకోవడంలో మాకు కొత్తేమీ కనిపించడం లేదు" అని పెస్కోవ్ అన్నారు. "భారత్‌కు రష్యా మాత్రమే ఏకైక చమురు సరఫరాదారు కాదని ప్రపంచ ఇంధన నిపుణులందరికీ తెలుసు. భారత్ ఎప్పుడూ వివిధ దేశాల నుంచి చమురును కొనుగోలు చేస్తూనే ఉంటుంది, కాబట్టి ఇందులో




వింతేమీ లేదు" అని ఆయన వివరించారు.

# ఆర్‌సీబీ అద్వితీయం.. ఫైనల్‌లో ఢిల్లీపై ఘనవిజయం

### క్యాపిటల్స్‌కు నాలుగో సారీ

### మంధాన, వోల్ మెరుపులు

మహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ టైటిల్‌ను రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కైవసం చేసుకుంది. 2024లో విజేతగా నిలిచినా నిరుడు దారుణ ప్రదర్శనతో నాలుగో స్థానంతో సరిపెట్టుకున్న ఆ జట్టు.. ఈసారి మాత్రం పట్టు విడువలేదు. ఆరంభం నుంచే చాంపియన్ ఆటతో ఆకట్టుకున్న ఆర్‌సీబీ.. ఫైనల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు షాకిచ్చి టోర్నీలో రెండో టైటిల్‌ను దక్కించుకుంది. వరుసగా ఐదు మ్యాచ్‌లు గెలిచి అందరికంటే ముందే ఫైనల్‌కు చేరిన బెంగళూరు.. అంతిమ పోరులో బంతితో విఫలమైనా బ్యాట్‌తో రెచ్చిపోయింది. ఢిల్లీ నిర్దేశించిన రికార్డు లక్ష్య ఛేదనలో స్మృతి మంధాన కెప్టెన్సీ ఇన్నింగ్స్‌కు తోడు జార్జియా వోల్ మెరుపులతో ఆ జట్టు.. రెండు బంతులుండగానే ఊదేసింది. ఇక వరుసగా నాలుగుసార్లు ఫైనల్ చేరి ఈసారైనా కప్పు కలను నెరవేర్చుకోవాలనుకున్న ఢిల్లీ క్యాపిటల్స్‌కు నాలుగో 'సారీ' నిరాశే ఎదురైంది.

వడోదర: ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) నాలుగో సీజన్ టైటిల్‌ను మాజీ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) కైవసం చేసుకుంది. గురువారం వడోదరలో జరిగిన ఫైనల్‌లో ఆ జట్టు.. ఢిల్లీ క్యాపిటల్స్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించి ఈ టోర్నీలో రెండో టైటిల్‌ను ఎగురేసుకుపోయింది. వరుసగా నాలుగుసార్లు ఫైనల్ చేరిన ఢిల్లీకి ఈసారి భంగపాటు తప్పలేదు. క్యాపిటల్స్ నిర్దేశించిన 204 పరుగుల ఛేదనను బెంగళూరు.. 19.4 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి దంచేసింది. కెప్టెన్ స్మృతి మంధాన (41 బంతుల్లో 87, 12 ఫోర్లు, 3 సిక్సులు), జార్జియా వోల్ (54 బంతుల్లో 79, 14 ఫోర్లు) రెండో వికెట్‌కు రికార్డు భాగస్వామ్యంతో క్యాపిటల్స్‌కు మరోసారి నిరాశ తప్పలేదు. తొలుత బ్యాటింగ్ చేసిన క్యాపిటల్స్.. బ్యాటర్లంతా సమిష్టిగా రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లే కోల్పోయి 203 పరుగుల భారీ స్కోరుచేసింది. జెమీమా



రోడ్రిగ్స్ (37 బంతుల్లో 57, 8 ఫోర్లు) కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడగా లారా వోల్వార్ట్ (25 బంతుల్లో 44, 3 ఫోర్లు, 2 సిక్సులు), చినెల్లె హెన్రీ (15 బంతుల్లో 35లి, 4 ఫోర్లు, 2 సిక్సులు) రాణించారు.

**మంధాన, వోల్ మెరుపులు**

భారీ లక్ష్యఛేదనలో రెండో ఓవర్‌లో 9 పరుగుల వద్దే ప్రమాదకర గ్రేస్ హారీస్ (9) వికెట్‌ను కోల్పోయినా బెంగళూరు వెనక్కి తగ్గలేదు. వోల్‌తో కలిసి మంధాన ధనాధన్ ఆటతో రెచ్చిపోయింది. ఇద్దరూ ఓవర్‌కు రెండు బౌండరీలకు తగ్గకుండా దంచడంతో పవర్ ప్లే ముగిసేసరికి బెంగళూరు 59/1 స్కోరు చేసింది. క్రీజులో కుదురుకున్నాక ఈ ద్వయం ఆ తర్వాత మరింత జోరు పెంచింది. నందని, శ్రీ చరణి వరుస ఓవర్లలో స్మృతి సిక్సులు కొట్టింది. ఇదే క్రమంలో 37 బంతుల్లో వోల్, 23 బంతుల్లో మంధాన అర్ధ శతకాలు పూర్తయ్యాయి. ఇన్నింగ్స్‌ను పూర్తిగా తమ నియంత్రణలోకి తెచ్చుకున్నాక ఈ జోడీ ఓవర్‌కు పది పరుగులకు తగ్గకుండా బాదడంతో బెంగళూరు లక్ష్యానికి చేరువైంది. గెలుపు దిశగా సాగుతున్న ఈ జోడీని ఎట్టకేలకు మిన్ను మణి 17వ ఓవర్లో వోల్‌ను ఔట్ చేయడంతో 165 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. వోల్ నిష్క్రమించినా అప్పటికే ఆర్‌సీబీ విజయం ఖాయమైంది. స్వల్ప వ్యవధిలో రిచా ఘోష్ (6), మంధాన నిష్క్రమించినా రాధా (12లి), క్లెర్ (7లి) లాంఛనాన్ని పూర్తిచేశారు.

**బాధ్యతగా బాదినా..**

బెంగళూరు ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్‌కు వచ్చిన ఢిల్లీ ఇన్నింగ్స్ నెమ్మదిగానే మొదలైంది. లారెన్ బెల్ కట్టడి చేయడం (4-0-19-0)తో ఆ జట్టు 3 ఓవర్లకు 9 రన్స్ మాత్రమే చేయగలిగింది. కానీ ఆ తర్వాతే ఢిల్లీ బ్యాటర్లు బాదుడుకు శ్రీకారం చుట్టారు. షెఫాలీ వర్మ (20) మినహా క్రీజులోకి వచ్చినవారంతా తమవంతు తలో చేయి వేయడంతో డబ్ల్యూపీఎల్ ఫైనల్ చరిత్రలోనే క్యాపిటల్స్ భారీ స్కోరు చేయగలిగింది. సయాలి 4వ ఓవర్లో లిజెల్లె లీ (30 బంతుల్లో 37, 3 ఫోర్లు, 3 సిక్సులు) రెండు సిక్సులు బాదింది. శ్రేయాంక ఓవర్లోనూ ఆమె 4, 4, 6 దంచడంతో ఢిల్లీ స్కోరు వేగం పుంజుకుంది. లీ స్థానంలో వచ్చిన జెమీమా.. బెంగళూరు బౌలర్లపై బౌండరీలతో విరుచుకుపడటంతో 11 ఓవర్లకు ఆ జట్టు స్కోరు వంద పరుగుల మార్కును దాటేసింది. శ్రేయాంక 12వ ఓవర్లో మూడు బౌండరీలు కొట్టిన ఢిల్లీ సారథికి వోల్వార్ట్ అద్భుత సహకారం అందించింది. 32 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తిచేసిన జెమీమాను క్లెర్క్ 16వ ఓవర్లో పెవిలియన్‌కు పంపింది. ఆఖర్లో హెన్రీ.. నాలుగు బౌండరీలు, రెండు సిక్సర్లతో అలరించింది

## స్పోర్ట్స్

### నేడే ఫైనల్ పోరు




ఐసీసీ అండర్-19 వన్డే ప్రపంచకప్‌లో యువ భారత జట్టు.. నేడు ఇంగ్లండ్‌తో జరుగబోయే ఫైనల్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. ఇరుజట్లూ టోర్నీలో అపజయమన్నదే లేకుండా ఫైనల్ చేరి టైటిల్ పోరుకు సిద్ధమయ్యాయి. ఈ టోర్నీలో భారత్ ఇప్పటికే 5 టైటిల్స్ గెలిచి ఆరో కప్పుపై కన్నేసింది. ఇంగ్లండ్‌కు మాత్రం 1998 తర్వాత మళ్లీ ట్రోఫీ దక్కలేదు. ఈసారి ఎలాగైనా 28 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించాలని ఆ జట్టు బరిలోకి దిగుతున్నది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ప్రారంభమయ్యే మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో వీక్షించొచ్చు.

### లవ్లీనా బోణీ



ఢిల్లీ : బాక్సమ్ ఎలైట్ ఇంటర్నేషనల్ 2026 టోర్నీలో భారత బాక్సర్ లవ్లీనా బొర్గొహైన్ బోణీ కొట్టింది. స్పెయిన్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో భాగంగా గురువారం జరిగిన మహిళల 75 కిలోల తొలి రౌండ్ బౌట్‌లో లవ్లీనా.. 5:0తో ఉక్రెయిన్ బాక్సర్ ఒల్హాపై ఏకపక్ష విజయం సాధించింది. ఆమెతో పాటు మంజు రాణి (48 కి.), నీతూ (51 కి.), కుసుమ్ (51 కి.), అరుంధతి (70 కి.) విజయాలు సాధించారు.



# సందేశంతో సుమతీ శతకం

అమర్దీప్ చౌదరి, శైలి చౌదరి జంటగా నటించిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సుమతీ శతకం' నేడు ప్రేక్షకుల ముందుకురాబోతున్నది. ఎం.ఎం.నాయుడు దర్శకత్వంలో సాయి సుధాకర్ కొమ్మాలపాటి నిర్మించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నది. ఈ సందర్భంగా గురువారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సకుటుంబ కథా చిత్రమిదని, వినోదానికి పెద్దపీట వేశామని హీరో అమర్దీప్ చౌదరి అన్నారు. ఈ కథలో అంతర్లీనంగా చక్కటి సందేశం ఉంటుందని దర్శకుడు ఎం.ఎం.నాయుడు పేర్కొన్నారు. అందరికి అందుబాటులో ఉండేందుకు సింగిల్ స్క్రీన్స్‌లో 100, మల్టీప్లెక్స్‌లో 150 రూపాయలుగా టికెట్ ధరలను నిర్ణయించామని నిర్మాత తెలిపారు. టేస్టీ తేజ, మహేష్ విట్ట, జేడీవీ ప్రసాద్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సుభాష్ ఆనంద్, రచన-దర్శకత్వం: ఎం.ఎం.నాయుడు.

# రియా చక్రవర్తి రీఎంట్రీ



బాలీవుడ్ హీరో సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ ఆత్మహత్య ఉదంతం యావత్ దేశాన్ని కలచివేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆయన ప్రేయసి రియా చక్రవర్తి జైలు జీవితాన్ని గడిపారు. అయితే సుశాంత్ ఆత్మహత్య విషయంలో రియా చక్రవర్తికి ఏం సంబంధం లేదని తీర్పు వెలువరిస్తూ గత ఏడాది సీబీఐ కేసును మూసి వేసింది. ఈ నేపథ్యంలో గత ఏడాది కాలంగా బాలీవుడ్‌లో రీ ఎంట్రీ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టింది రియా చక్రవర్తి. చివరకు నెట్‌ఫ్లిక్స్ ఫ్యామిలీ బిజినెస్ వెబ్ సిరీస్‌లో అవకాశం దక్కించుకుంది. ఇటీవలే ఈ సిరీస్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రియా చక్రవర్తి సోషల్‌మీడియాలో ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. ఏడేళ్ల విరామం తర్వాత తిరిగి కెమెరా ముందుకు రావడం ఆనందంగా ఉందని, ఈ క్షణాలను నమ్మలేకపోతున్నానని, కెరీర్ ముగిసిపోతుందనుకునే తరుణంలో తన ధైర్యమే కాపాడిందని రియా చక్రవర్తి పోస్ట్‌లో పేర్కొంది.



# ఉదయ్‌పూర్‌లో పెళ్లి

## 26న విజయ్-రష్మికల వివాహం

గత ఏడాది అక్టోబరులో విజయ్ దేవరకొండ రష్మికా మందన్నాల నిశ్చితార్థం జరిగినప్పట్నుంచి వీరి వివాహ తేదీ ఎప్పుడు? అనే విషయంపై చర్చ మొదలైంది. ఈ నెల 26న ఈ ప్రేమికులు... భార్యాభర్తలు కానున్నారు. రాజస్తాన్‌లోని ఉదయ్‌పూర్ ప్యాలెస్ వీరి పెళ్లికి వేదిక కానుంది. ఇంకా 20 రోజులే ఉన్నందున ఇటు విజయ్ అటు రష్మిక కుటుంబ సభ్యులు జోరుగా పెళ్లి పనులతో బిజీగా ఉన్నారు. ఇరువైపు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ పెళ్లి జరగనుంది. అలాగే హైదరాబాద్‌లో మార్చి 4న సినీ, రాజకీయ ప్రముఖులు, ఇతర సన్నిహితుల కోసం గ్రాండ్ రిసెప్షన్ ఏర్పాటు చేయాలనుకుంటున్నారని సమాచారం. ఇక గతంలో 'గీత గోవిందం, డియర్ కామ్రేడ్' చిత్రాల్లో విజయ్‌రష్మిక జంటగా నటించిన సంగతి గుర్తుండే ఉంటుంది. తాజాగా వీరి కాంబినేషన్‌లో మూడో సినిమాగా 'రణబాలి' రూపొందుతోంది. ఈ చిత్రం సెప్టెంబరు 11న విడుదల కానుంది.

# అలా జరగాలని కోరుకోండి!

అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. పునర్జన్మలతో ముడిపడిన ఈ కథలో అల్లు అర్జున్ ద్విపాత్రాభినయంలో కనిపిస్తారని సమాచారం. ఈ సినిమాలో కథానాయికగా దీపికా పడుకోన్ నటిస్తున్నది. కీలకమైన అతిథి పాత్రలో మృణాల్ ఠాకూర్ కనిపించనుందని ప్రచారం జరుగుతున్నది. ఈ భామ ఇప్పటికే షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నదని వార్తలొచ్చాయి. వీటిపై తాజా ఇంటర్వ్యూలో స్పందించింది మృణాల్ ఠాకూర్. అల్లు అర్జున్-అట్లీ ఈ సినిమాలో మీ పాత్ర ఎలా ఉండబోతున్నది? అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు మృణాల్ బదులిచ్చింది. 'నిజంగా నేను ఆ సినిమాలో నటిస్తున్నానా? అలాంటి అద్భుతం జరగాలని మీరు ప్రార్థించండి. ఒకవేళ ఈ వార్త నిజమైతే మనందరం సెలబ్రేట్ చేసుకుందాం' అంటూ కాస్త వ్యంగ్యంగా సమాధానమిచ్చింది. దీంతో ఈ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌లో మృణాల్ ఠాకూర్ ఇంకా ఖరారు కాలేదని, ఇప్పటివరకు వచ్చిన వార్తలన్నీ పుకార్లేనని తేలిపోయింది. అయితే రెండో నాయిక పాత్ర కోసం జాన్వీకపూర్‌తో పాటు మృణాల్ పేరును చిత్ర బృందం పరిశీలిస్తున్నదని ఫిల్మ్‌నగర్ టాక్.



# హీరో అంటే కేవలం హీరోయిజమే కాదు: ఆనంద్ దేవరకొండ

"నటీనటులకు తొలి సినిమా ఎంత ముఖ్యమో నాకు తెలుసు. అలాగే యూనిట్ కష్టం కూడా తెలుసు. అందుకే 'శ్రీ చిదంబరంగారు' ఈవెంట్‌కి వచ్చాను. ఈ మూవీ టీజర్ ఎంతో నచ్చింది. హీరో అంటే కేవలం హీరోయిజమే కాదు. జనాలకు నమ్మకం కూడా ఇవ్వాలి. ఈ సినిమా ఇంటెన్షన్ అదే. ఈ మూవీలో హీరో పాత్ర చేయడం చాలా కష్టం. కానీ, వంశీని చూశాక ఎంతో కన్విన్సింగ్‌గా అనిపించింది. ఇలాంటి సినిమాలను మన ప్రేక్షకులు ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని హీరో ఆనంద్ దేవరకొండ తెలిపారు. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన చిత్రం 'శ్రీ చిదంబరంగారు'. వినయ్ రత్నం దర్శకత్వం వహించారు. చింతా వరలక్ష్మి సమర్పణలో చింతా వినీషా రెడ్డి, చింతా గోపాలకృష్ణా రెడ్డి నిర్మించిన ఈ మూవీని వంశీ నంది పాటి నేడు విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం ప్రీ రిలీజ్ వేడుకకి సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి, ఆనంద్ దేవరకొండ, నిర్మాత, నటి నిహారిక కొణిదెల అతిథులుగా హాజరై, 'శ్రీ చిదంబరం గారు' సక్సెస్ అవ్వాలని ఆకాంక్షించారు. వంశీ నంది పాటి మాట్లాడుతూ "ఇన్‌సెక్యూరిటీని దాటి జీవితంలో ఎలా ఎదగాలి అనేది ఈ చిత్రకథ. అన్నీ కోల్పోయాం అనుకునేవాళ్లకు స్ఫూర్తి, ధైర్యం నింపే సినిమా ఇది" అని చెప్పారు. "హీరో కావాలనే నా కల 'శ్రీ చిదంబరంగారు'తో నెరవేరింది" అన్నారు వంశీ తుమ్మల.




printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512